ప్రజాశక్తి
సోమవారం 10 జులై 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఇంకానా.. ఇకపై సాగవు

◆ హామీలు అమలు చేయాల్సిందే
◆ నేడు కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల వంటావార్పు
◆36 గంటలు ఆందోళన

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

అంగన్‌వాడీల కష్టాలు ప్రభుత్వానికి పట్టడం లేదు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదు సరికదా.. రోజురోజుకూ పనిభారాన్ని పెంచుతూ పోతోంది. ఇటీవల కాలంలో రాజకీయ వేధింపులూ, అధికారుల ఒత్తిళ్లూ పెరిగాయి. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు సోమవారం నుంచి ఆందోళనబాట పట్టారు.

ముఖ్యమంత్రి, మంత్రులు ఎక్కడకెళ్లినా వారి జేబుల నుంచి పైసా తీయక్కర్లేదు. వారి ఖర్చంతా ప్రొటోకాల్ విభాగమో, లేదంటే వారిశాఖలో భరిస్తాయి కాబట్టి టిఎ, డిఎలు పనివారికుండదు. బకాయిల సమస్యా తలెత్తదు. వారెక్కడకు వెళ్లినా జేబులో డబ్బులు తీసి ఖర్చుపెడితే వారికి తెలుసునేమో.. దాదాపు 78 నెలల నుంచి టిఎ, డిఎల్లేకుండా పనిచేస్తున్న అంగన్‌వాడీల సమస్య. అధికారికంగా నెలకు రెండుసార్లు సెక్టార్, ప్రాజెక్టు మీటింగ్‌కు అంగన్‌వాడీ కార్యకర్త వెళ్లాలి. అందుకు ప్రభుత్వం రూ.250 చొప్పున నెలకు రూ.500 డిఎ, బస్సు ఛార్జీల ప్రకారం కిలోమీటర్ల బట్టి రవాణా ఛార్జీలు చెల్లించాలి. 2017 నుంచి 2023 జూన్ వరకూ అంటే దాదాపు 78 నెలలుగా డిఎ, రవాణా ఛార్జీలు అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇవ్వలేదు. ప్రభుత్వం నిర్దేశించిన లెక్క ప్రకారం నెలకు రూ.500 చొప్పున 78 నెలలకు ప్రభుత్వం నుంచి డిఎ రూపంలో రూ.39 వేలు రావాల్సివుంది. దీనికి రవాణా ఛార్జీలు, ప్రభుత్వ లెక్కల్లోలేని మీటింగ్ ఖర్చులు కలిపితే ప్రభుత్వం నుంచి మరింత రావాల్సివుంటుంది. ఈ ఖర్చులేకాదు, ప్రయివేటు అంగన్‌వాడీ భవనాల అద్దెకు సరిపడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడంతో ఆ అద్దె భారం మిగతా 2లో..

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే అదనంగా వేతనాలు చెల్లించాలి. సుప్రీం తీర్పు ప్రకారం గ్రాట్యూటీ వర్తింపజేయాలి. 300 జనాభా దాటిన మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చి వేతనాలు చెల్లించాలి. టిఎ, డిఎ బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలి.

– ఎం.నాగశేషు, జిల్లా ప్రధాన కార్యదర్శి,
ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు)

ధర్నాలో గంగారావు, కుమార్, సిఐటియు కార్యకర్తలు

రుషికొండ బీచ్‌కు

ప్రవేశ రుసుం రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రుషికొండ బీచ్‌లో ప్రవేశానికి రుసుం వసూలు చేయాలని పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగదాంబ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ వ్యక్తి ప్రవేశానికి రూ.20, పార్కింగ్ ఫీజుల కింద ద్విచక్ర వాహనానికి రూ.10, కారుకు రూ.30, బస్సుకు రూ.50, స్నానాలు చేసి బట్టలు మార్చుకున్నందుకు రూ.30 వసూలు చేయాలని నిర్ణయించడం దారుణమన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పాలన సాగుతోందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీచ్‌లకు ప్రవేశ రుసుం పెట్టడం దుర్మార్గమన్నారు. ఎంతో పేరు ప్రఖ్యాతలుగాంచిన గోవా బీచ్‌కుగానీ, మద్రాస్ మెరీనా బీచ్‌కుగానీ ఎటువంటి ప్రవేశ రుసుములూ లేని విషయాన్ని గుర్తు చేశారు. కొత్తగా మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి ప్రతిపాదన చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే ప్రజల మీద ఇంటి, చెత్త పన్నులు, విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచి నడ్డి విరిస్తున్నారన్నారు. ఎంవిపి.కాలనీలోగల మిగతా 2లో..

విశాఖ పోర్టు మరో రికార్డు

▶ వార్త మెయిన్‌లో..

బాలికపై అత్యాచారం

▶ వార్త మెయిన్‌లో..

భళా.. సత్యభామ నృత్యోత్సవం

▶ వార్త 2లో..

అన్నవరంలో..

ఒబెరాయ్ లగ్జరీ రిసార్ట్స్‌కు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - భీమునిపట్నం : మండలంలోని అన్నవరం గ్రామంలో ఒబెరాయ్ హోటల్ గ్రూప్ ఏడు నక్షత్రాల సదుపాయాలతో నిర్మిస్తున్న లగ్జరీ రిసార్ట్స్‌కు సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. కడప జిల్లా గండికోట నుంచి ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పర్యాటక అభివృద్ధి, ప్రోత్సాహంలో భాగంగా తలపెట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆయన ఆదేశించారు. అనంతరం అన్నవరంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ రూ.350 కోట్లు ఖర్చుతో నలభై ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఒబెరాయ్ రిసార్ట్స్ ఈ ప్రాంత అభివృద్ధిలో భాగమౌతుందన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎనిమిది కిలోమీటర్లు, ప్రతిపాదిత బీచ్ కారిడార్‌కు 150 మీటర్ల దూరంలో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో భాగంగా ఏడు నక్షత్రాలు సదుపాయాలతో 300 విల్లాస్ నిర్మిస్తారని, తద్వారా 5500 మందికి ఉపాధి లభిస్తుందని, ఈ ప్రాజెక్టు నాలుగు సంవత్సరాల్లో మిగతా 2లో..

కొత్త యూనిట్లు ఏర్పాటుకు కృషి

◆ కంపెనీలకు నిరంతర సహకారం
◆ 'ప్రజాశక్తి'తో వి సెజ్ డవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాస్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

'సెజ్‌లో కొత్త యూనిట్లు ఏర్పాటు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. కంపెనీ ఏర్పాటుకు తలెత్తుతున్న అడ్డంకులను తొలగించడానికి మా వంతు ప్రయత్నాలు చేస్తున్నాం. ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన వ్యవహారాలను చక్కదిద్దేందుకు కస్టమ్స్ అధికారులకు సహకరిస్తున్నాం. సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సెజ్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం' అని వి సెజ్ డవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాస్ తెలిపారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు వెల్లడించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ప్రస్తుతం వి సెజ్‌లో ఎన్ని కంపెనీలు ఉన్నాయి ? ఎంత మంది ఉపాధి పొందుతున్నారు ?

ప్రస్తుతం వి సెజ్‌లో 52 వర్కింగ్ యూనిట్లు ఉన్నాయి. వీటిలో ఐదు వేల మంది ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. స్థానికంగా ఐదు ఫార్మా యూనిట్లు ఉన్నాయి. కొన్ని యూనిట్లు కరోనా విపత్కర కాలంలో కొన్ని మందులు, వ్యాక్సిన్లు తయారు చేశాయి. స్థానికంగా సరఫరా చేయడం ద్వారా ప్రజలకు మేలు జరిగింది.

గత ఏడాది నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకున్నారా ?

2021-22లో రూ.1,35,498 కోట్ల ఎగుమతులతో పోలిస్తే,. 2022 -23 సంవత్సరానికి రూ.1,65,000 కోట్లతో లక్ష్యాన్ని అధిగమించి ఎగుమతులు చేశాం. 33 శాతం వృద్ధి నమోదైంది. ఎగుమతులు పెంచడానికి, ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం.

సెజ్‌లో మహిళలకు ఎలాంటి మిగతా 2లో..

ప్రవేశ రుసుం రద్దు చేయాలని ధర్నా

(మొదటి పేజీ తరువాయి..) హెల్త్ ఎరీనాలో వాకర్స్ నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, కొత్తగా నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్సును ప్రైవేటు వారికి ఇచ్చి విపరీతంగా డబ్బులు తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రజల డబ్బుతో నిర్మించిన వాటిని ప్రైవేటు వాళ్లకి కట్టబెట్టి తిరిగి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే రుషికొండ బీచ్‌కు ప్రవేశ రుసుం, పార్కింగ్ ఫీజులు వసూలు చేయాలనే ప్రతిపాదనను విరమించాలని, లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. రుషికొండ బీచ్‌కు ప్రవేశ రుసుం విషయంపై రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్ స్పందిస్తూ ఇది ప్రతిపాదన మాత్రమేనని, దీన్ని తాత్కాలికంగా ఉపసంహరించుకుంటామని, ప్రభుత్వమే ఆ భారాన్ని భరిస్తుందని చెప్పడం చూస్తుంటే తర్వాత కాలంలోనైనా మొత్తం బీచ్‌లన్నింటికీ చుట్టూ గోడలు గట్టి, గేట్లు పెట్టి, గంటల వారీగా రేట్లు నిర్ణయించి వసూలు చేయడానికి సిద్ధపడినట్లు అనిపిస్తోందన్నారు. ఇటువంటి నిర్ణయాలను, ఆలోచనలను ప్రజలు ఏమాత్రమూ అంగీకరించబోరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.సుబ్బారావు, పి.మణి, కెవిపి.చంద్రమౌళి, ఎ.సీతాలక్ష్మి, ఎం.సూరీడు, పైడిరాజు, కె.చంద్రశేఖర్, పిఎస్.నారాయణ, ప్రసాద్, రామారావు, కుమార్, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ప్రవేశ రుసుం లేదు : మంత్రి అమర్‌నాథ్

ఎంవిపి.కాలనీ : రుషికొండ బీచ్‌లో ప్రవేశానికి రుసుం వసూలు చేయనున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రుషికొండ బీచ్‌కు బ్లూ స్టార్ హోదా లభించిన నేపథ్యంలో నిబంధనల ప్రకారం ఆ బీచ్‌లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రుసుము వసూలు చేయాలని కేంద్రం పేర్కొందని తెలిపారు. అయితే, బీచ్‌లో ప్రవేశానికి ప్రజలు ఎటువంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదని, సదుపాయాలు కల్పించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

ఒబెరాయ్ లగ్జరీ రిసార్ట్స్‌కు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి..) పూర్తవుతుందని తెలిపారు. భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు నెలల కాలంలోనే తన నియోజకవర్గానికి మూడు ప్రాజెక్టులు మంజూరు చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఒబెరాయ్ గ్రూప్ రిసార్ట్ ప్రాజెక్టుకు జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, శాసనమండలి సభ్యురాలు వరుదు కల్యాణి, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి హుస్సేన్ సాహెబ్, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు ఫణి శ్రీనివాస్, ఎంపిపి డి.వాసురాజు, జెడ్‌పిటిసి గాడు వెంకటప్పడు, అన్నవరం సర్పంచ్ ఎం.సంతోషి, ఎంపిటిసి సభ్యులు ఎస్.దుర్గాలమ్మ, వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు, తహశీల్దార్ కోరాడ వేణు గోపాల్, ఎంపిడిఒ వెంకటరమణ పాల్గొన్నారు.

శిష్టకరణాలను ఒబిసి జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శిష్టకరణాలను ఒబిసి జాబితాలో చేర్చాలని కోరుతూ శిష్టకరణ సాధన సమితి నాయకులు ఎన్.గజపతిరావు ఆధ్వర్యంలో సుమారు 200 మంది శిష్టకరణ సభ్యులు ఆదివారం లాసన్స్ బే కాలనీలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావును కోరారు. కార్యక్రమంలో సంఘం జాతీయ అధ్యక్షులు బెనర్జీ, ప్రధాన కార్యదర్శి కెవి.ప్రకాష్, విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కిషోర్ పాల్గొన్నారు.

భళా.. సత్యభామ నృత్యోత్సవం

నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న కళాకారులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యాన కళాభారతి ఆడిటోరియంలో తొమ్మిదోసారి అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న సత్యభామ యువ నృత్యోత్సవ్ రెండోరోజైన ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా ముగిసింది. ప్రపంచం నలు మూలాల నుంచి ఈ ఉత్సవంలో పాల్గొన్న వారు భారతీయ సంప్రదాయ నాట్యకళా ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరింపజేశారు. వీక్షకుల హర్షధ్వనాల మధ్య కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కూచిపూడి సిద్ధేంద్రయోగి కళాపీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రికి నిర్వాహకుల తరఫున ముఖ్య అతిథి ఆదాయపన్నుల శాఖ కమిషనర్ ఎస్.రవిశంకర్ నారాయణ్, గౌరవ అతిథి అనకాపల్లి పోలీస్ సూపరింటెండెంట్ కెవి.మురళి, ఫెస్టివల్ డైరెక్టర్, ద డ్యాన్స్ ఇండియా ఎడిటర్ బత్తిన రంగ విక్రమ్ కుమార్ గౌడ్, విశిష్ట అతిథులు సాయి వెంకటేష్, జగబంధు జెనా చేతుల మీదుగా పద్మశ్రీ డాక్టర్ కె.శోభానాయుడు ఎక్సలెన్స్ అవార్డు-2023ను ప్రదానం చేశారు. విశాఖకు చెందిన ప్రముఖ కూచిపూడి నర్తకి సూడగాని గీతా నారాయణ్ సత్యభామ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. కేరళకు చెందిన ప్రఖ్యాత మోహినీయట్టం కళాకారిణి చిత్ర సుకుమారన్ జ్యూరీ ప్రత్యేక పురస్కారాన్ని అందుకున్నారు. రెండో రోజు ఉత్సవ ప్రదర్శనలలో భాగంగా ప్రముఖ కూచిపూడి నర్తకి సూడగాని గీతా నారాయణ్ నాట్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మొదటి పేజీ తరువాయి..

ఇంకానా.. ఇకపై సాగవు

కూడా అంగన్‌వాడీలు భరిస్తున్నారు.

పెరగని మెనూ ఛార్జీలు.. అంగన్‌వాడీలపైనే భారం

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ్ మెనూ ఛార్జీలను పెరిగిన నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలకు తగినట్లు ప్రభుత్వం పెంచలేదు. పిల్లలు, బాలింతలు, గర్భిణులకు ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణంలో ఆహారం పెడుతుండడంతో అంగన్‌వాడీ కార్యకర్తలకు అదనంగా సొంతడబ్బులు పడుతున్నాయి. గ్యాస్ ధర పెరిగినా ఆ ధరకు తగినట్లు గ్యాస్ రేటు ఇవ్వకపోవడంతో ఆ భారమూ అంగన్‌వాడీలపై పడుతోంది. ప్రభుత్వమే నేరుగా అంగన్‌వాడీ కేంద్రాలకు గ్యాస్ సరఫరా చేస్తే కొంతవరకు ఉపశమనం లభిస్తుంది. అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కంటే వేతనం ఎక్కువ ఇస్తామని పాదయాత్ర సందర్భంగా అంగన్‌వాడీలకు హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తెలంగాణ కంటే ఎక్కువ ఇవ్వలేదు సరికదా తెలంగాణ ప్రభుత్వమిస్తున్న వేతనాలు కూడా ఇక్కడ ఇవ్వలేదు. పైపెచ్చు సంక్షేమ పథకాలను అంగన్‌వాడీలకు వర్తింపజేయడంలేదు. సిటీలో నెలకు రూ.12 వేలు, గ్రామీణ ప్రాంతంలో రూ.10 వేలలోపు వేతనం కలిగిన వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామంటూనే.. సిటీలో రూ.12వేలలోపు, గ్రామీణ ప్రాంతంలో రూ.7 వేలు వేతనం పొందుతున్న అంగన్‌వాడీలకు పథకాలు అమలుచేయడంలేదు.

అమలుకాని హామీలు

2018లో కార్యకర్తలకు రూ.1500, హెల్పర్‌కు రూ.750, మినీ వర్కర్‌కు రూ.1250 వేతనం పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ హామీని ఆ తరువాత అమలుచేయలేదు. అంగన్‌వాడీ వర్కర్లకు గ్రాట్యూటీ ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడంలేదు. తెలంగాణలో అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.13,650, హెల్పర్‌కు 7,500, మినీ అంగన్‌వాడీ వర్కర్‌కు రూ.7,500 వేతనం లభిస్తుంటే, మన రాష్ట్రంలో కార్యకర్తకు రూ.11,500, హెల్పర్, మినీ అంగన్‌వాడీలకు రూ.7 వేలు చొప్పున ప్రభుత్వం వేతనం చెల్లిస్తోంది. అయినా వీటన్నింటినీ భరిస్తూ పేదలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీలు రాజకీయ వేధింపులు, అధికారుల ఒత్తిళ్లకు గురవుతూనేవున్నారు. ఈ తరహా వేధింపులు, భారాలు, సమస్యల్లేకుండా సమర్థవంతమైన సేవలు పేదలకు అందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులుగా అంగన్‌వాడీలను గుర్తించాలని, అంతవరకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలన్న డిమాండ్లతో సోమవారం ఉదయం నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు వంటావార్పు నిర్వహించి 36 గంటలు ఆందోళన చేపట్టనున్నారు.

కొత్త యూనిట్లు ఏర్పాటుకు కృషి

ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి?

ఇక్కడ స్త్రీ, పురుషులిద్దరికీ సమాన అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. కంపెనీలు ఇరువురినీ నియమించుకుంటున్నాయి. వాస్తవానికి కొన్నిచోట్ల పురుషుల కంటే ఎక్కువ సంఖ్యలో మహిళలే పనిచేస్తున్నారు. వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నాం. రవాణా, వైద్యం, భద్రత, సంక్షేమం, క్యాంటీన్ విషయాలతో పాటు తరచూ వైద్య శిబిరాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం.

యూనిట్ల ద్వారా మొత్తం ఉత్పత్తిలో ఎంత శాతం ఎగుమతి చేయబడుతుంది?

ఉత్పత్తిలో ఎక్కువ భాగం ఎగుమతి చేయబడుతుంది. దాదాపు 70-80 శాతం ఎగుమతి జరుగుతుంది. ఏ యూనిట్ స్థానిక మార్కెట్‌లో అమ్ముకోవడానికి ఆసక్తి చూపదు. ఇక్కడ ఉత్పత్తి చేసిన వాటిని అమ్ముకోవడానికి వివిధ రకాల ట్యాక్సులు చెల్లించాల్సి ఉంది.

యువతకు ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయి?

వి సెజ్‌లో ఏర్పాటు చేసిన యూనిట్లు యువతకు ఉపాధి కల్పిస్తాయి. పరిశ్రమల అవసరాలను బట్టి యువతకు శిక్షణ ఇవ్వడానికి, వారిని కంపెనీల్లోకి తీసుకోవడానికి, పారిశ్రామికంగా సిద్ధం చేయడానికి ప్రభుత్వాలు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి.

ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలేంటి?

కొన్నేళ్లుగా పెద్ద ప్రమాదాలేవీ జరగలేదు. ప్రమాద రహిత ప్రాంతంగానే వి సెజ్ ఉంది. అయినప్పటికీ ప్రమాదాలు జరగకుండా అన్ని యూనిట్లూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి. కొన్ని ప్రధాన యూనిట్లు అగ్నిమాపక వ్యవస్థ, అగ్నిమాపక యంత్రాలు, ఇసుక బకెట్లు మొదలైన వాటిని ఏర్పాటు చేసుకున్నాయి. మేమూ అప్రమత్తంగా ఉంటున్నాం.

ఏయే కంపెనీలు రాబోతున్నాయి?

వి సెజ్‌లో యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి రెండు, మూడు ప్రతిపాదనలు వచ్చాయి. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన చివరి యూనిట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో దాదాపు మూడు యూనిట్లు ఆమోదించబడ్డాయి. మొత్తం రూ.1191.78 లక్షల పెట్టుబడితో 824 మందికి ఉపాధి అవకాశాలను కల్పించే అవకాశముంది.

ఎదురవుతున్న సవాళ్లేంటి?

వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం కారణంగా సాఫ్ట్‌వేర్ కంపెనీలు సెజ్‌లలో కంపెనీలు ఏర్పాటు చేయడం సవాలుగా మారింది. తద్వారా డెవలపర్లు సమస్యలను ఎదుర్కొంటున్నారు. సంక్షోభాన్ని అధిగమించడానికి వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ నుంచి కొన్ని మంచి విధాన నిర్ణయాలు త్వరలో వెలువడే అవకాశం ఉంది.

రైల్వే సముదాయాలలో డిఆర్ఎం ఆకస్మిక తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న డిఆర్ఎం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేర్ డివిజన్ డిఆర్ఎం అనూప్ సత్పతి రైలు కార్యకలాపాల భద్రతను నిర్ధారించడం, వివిధ ప్రదేశాలలో, లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద పనిచేసే సిబ్బంది పనితీరుపై దృష్టి పెట్టి శనివారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పెందుర్తి, సింహాచలం నార్త్, మర్రిపాలెం యార్డ్, విశాఖపట్నం స్టేషన్లలో ఆయన పర్యటించారు. సిబ్బంది లాబీలను పరిశీలించారు. ఆయన వెంట సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ మోహిత్ బ్రహ్మ, అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (ఆపరేషన్స్) ఎస్‌కె.బలియార్ సింగ్ ఉన్నారు.

పోలీసుల అదుపులో 17 మంది జూదరులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రీన్‌పార్క్ హోటల్ దగ్గర ఉన్న శ్రీనివాస అపార్ట్‌మెంట్‌లోని ఓ గదిలో కొందరు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఆదివారం పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. టాస్క్‌ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.త్రినాథరావు ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. పదిహేడు మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.లక్షా 61 వేల 60 నగదును, 18 మొబైళ్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల కోసం టూ టౌన్ పోలీసులకు నిందితులను అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
SOP: 14/2023
Between :
Seeramsetty Bala Venkata Sandeep ... **Petitioner**
And
Seeramsetty Sreedevi & Others ...**Respondents**
GENERAL NOTICE
యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా శ్రీ శీరంశెట్టి నార్య నారాయణ (లేటు) గారు హిందూస్థాన్ షిప్‌యార్డు స్టాఫ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి॥ విశాఖపట్నం నందు Fixed Depositsలో 1/3వ వంతు తీసుకొనుటకు గాను పై కోర్టులో సదరు కేసును "Succession Certificate" జారీ యొయ్యమని సదరు కేసును దాఖలు చేసియున్నారు. కావున యుందుపై ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల తే **26.07.2023దీన ఉ.10.30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించెదమగును.
(By Court Order)
Sri S.Ramamurthy Naidu
Advocate, Visakhapatnam
Cell: 9393112664
Visakhapatnam
Date : 07.07.2023

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 759/2021
Between:
Smt. Boddepalli Krishna Kumari, W/o Srinivasu, aged 43 years, R/o D.No. 58-22-58, III Floor, Puja Residency, Susarala Colony, Baji Junction, Visakhapatnam-530027, Aadhaar No. 6620 7071 4854, Cell No. 9100898561 ... **Plaintiff**
And:
Sri Namala Venkateswara Rao, S/o. Satyanarayana, aged about 53 years, R/o Srivari Nilayam, 4th floor, D.No.39-13-20/2, Beside Muralinagar Sub-Post Office, Muralinagar, Visakhapatnam-530007. ...**Defendant**
To
Sri Namala Venkateswara Rao, S/o Satyanarayana, aged about 53 years, R/o Srivari Nilayam, 4th floor, D.No.39-13-20/2, Beside Muralinagar Sub-Post Office, Muralinagar, Visakhapatnam-530007.
Whereas the above plaintiff has filed the above suit against you for the reliefs mentioned therein. Whereas it is found to the satisfaction of Honourable Court that you have been evading consistently the receipt of summons in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substitute service of summons to you by way of publication in this newspaper. Take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable II Addl. Junior Civil Judge Court, Visakhapatnam** on **18-08-2023 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.
(By order of the Hon'ble Court)
DUPPALA APPA RAO,
Advocate, Off: D.No. 28-4-6, Yellamma Thota, Besides B.B.R Packers & Movers, Bommana Back side Road, Dabagardens, Visakhapatnam-530020, AP

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P.No. 26/2020 in Dispute No. 423/2015
Between:
M/s. Margadarsi Chit Fund Private Limited. Seethammapeta Branch Visakhapatnam ...**Decree Holder**
And:
Mr. K.Bhaskara Rao and 5 others ...**Judgment Debtors**
PROCLAMATION OF SALE
Notice is hereby given that by an order of the Court named above, the property of 5th Jdr (i.e. **Pentapalli Dhana Lakshmi, W/o. Chandra Sekhar**) mentioned in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decree holder mentioned in the above E.P. for sum of Rs. 11,22,904/- (excluding publication charges and battas) up to the date of sale in the aforesaid dispute against the judgement debtor mentioned above.
Public are hereby informed that the sale will be by public auction and the same will be held between **10-30 A.M. to 05-00 PM on 25-07-2023** at public court i.e., PRINCIPAL JUNIOR CIVIL JUDGE'S COURT, BHEEMUNI PATNAM. At the sale the public are generally invited to bid, either personally or by duly authorised agent subject to terms and conditions to sale which may be had from the counsel for the decree holder whose address particulars are furnished hereunder.
SCHEDULE OF PROPERTY
The Immovable Property of Jdr 5: Visakhapatnam District, Madhurawada Sub Registry, Patta No. 585, Covered by Survey No. 4/3, built in 1418 Sft. (Including Common area) and 80 Sft. Car Parking vide Document No. 6385/ 2015, Flat No. 402, 3rd Floor in J.J. Mansion Apartment, Madhurawada Village, Visakhapatnam within the limits of Greater Visakhapatnam Municipal Corporation and bounded as follows:
East : Open to Sky
South : Open to SKY
West : Common Corridore
North : Common Corridore
DHR's Value : Rs. 30,00,000/-
FA's Value : Rs. 50,00,000/-
JDR's Value : Not known as the Jdr did not furnish the same.
P.MURALI GOPAL
Advocate, Visakhapatnam-530016.
Cell: 98483 20248
Visakhapatnam
09-07-2023

2018లో గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేసిన శిలాఫలకం

సుందరీకరణ చేయాల్సిన చెరువు ఇదే...

ఈ నెల 1న ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేసిన శిలాఫలకం

సుందరీకరణ అయ్యేనా?

చిల్లపేట చెరువు అభివృద్ధికి నాడు గంటా, నేడు ముత్తంశెట్టి శంకుస్థాపనలు

ప్రజాశక్తి -తగరపువలస

ఏళ్ల నాటి అపరిష్కృత సమస్యలకు పరిష్కారం లభిస్తే ప్రతి ఒక్కరూ అభినందించక తప్పదు. ఎన్నికలు వస్తున్నాయని రాజకీయ ప్రయోజనాలు ఆశించి శంకుస్థాపనలు చేస్తే అటువంటి ప్రజాప్రతినిధులు ప్రజా విశ్వాసం కోల్పోతారు. చిల్లపేట పెద్ద చెరువు సమస్య పెద్దదనే చెప్పాలి. ఈ చెరువు విస్తీర్ణం ఎంత అనేది కాసేపు పక్కన పెడితే, 25 ఎకరాల విస్తీర్ణంలో ఎపి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ నిధులు రూ.6.50 కోట్లతో పునరుద్ధరణ పనులకు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఈ నెల 1వ తేదీన శంకుస్థాపన చేశారు. మూడు నెలల వ్యవధిలో పూర్తి చేయాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు కూడా. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 2018 డిసెంబర్ 1న అప్పటి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు రూ.కోటీ 98 లక్షలతో ఇదే చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. 2019 ఎన్నికలకు ముందు ఆయన అలా శంకుస్థాపన చేశారు. 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇలా శంకుస్థాపన చేశారంటూ పలువురు స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

పెద్ద చెరువు సమస్య పెద్దదే...

ఇక్కడి చెరువు సమస్య పెద్దదని చెప్పాలి. ఎందుకంటే పట్టణ జనాభాతో పాటు అవసరాలు పెరుగుతున్నాయి. బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు కూడా అదే స్థాయిలో జోరందుకున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఎక్కువగానే ఉన్నాయి. ఆయా సంస్థల నుంచి వాడుక నీరు, పలు వ్యర్థాలు, వర్షపు నీరు కాల్వల ద్వారా ఇదే చెరువులో చేరుతుంది. తగరపువలస పట్టణ పరిధిలోని ఎక్కువ శాతం మురుగు నీరు ఇదే చెరువులోకి వస్తుంది. ఇరిగేషన్ శాఖ పర్యవేక్షణలో ఉండే ఈ చెరువు నిర్వహణ బాధ్యతను దాదాపు ఏడేళ్ల క్రితమే జివిఎంసికి అప్పగించేశారు. అప్పటికి చెరువు కింద సుమారు 40 ఎకరాలు పంట భూమి ఉన్నట్లు సమాచారం. చెరువు కింద వరి పండించేవారు. మూడు ఫ్లూయిజ్‌లు ఉండేవి. ప్రస్తుతం రెండు ఫ్లూయిజ్‌లు మూతపడినట్లు తెలుస్తోంది. కాలక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకోవడంతో పంట పొలాలు స్థానంలో ప్లాట్లు వెలిశాయి. కొంత మంది సొసైటీగా ఏర్పడి ఇదే చెరువులో చేప పిల్లలు పెంపకం చేస్తూ ఉపాధి పొందుతున్నారు. చేప పిల్లలు పెరిగేందుకు వాడే దాణా వల్ల చెరువులోని నీరు కలుషితమై దుర్వాసన వస్తుందన్న కొందరి వాదనలో వాస్తవం లేదని మత్స్య శాఖ అధికారులు ఏనాడో తేల్చి చెప్పారు. కుండలోని నీరు వారం రోజులు నిల్వ ఉంటే దుర్వాసన ఎలా వస్తుందో, పెద్ద చెరువులోకి వస్తున్న నీరు ప్రవహించే వీలు లేనప్పుడు అనివార్యంగా దుర్వాసన వస్తుందని ఆ శాఖ అధికారులు స్పష్టం చేసిన విషయం విదితమే. చెరువులోకి మురుగు నీరు, వ్యర్థాలు రాకుండా ప్రత్యామ్నాయం వెతకాల్సివుంది. చెరువు సుందరీకరణ పనులు ఇప్పటికైనా వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బోటు బోల్తా : మత్స్యకారులు సురక్షితం

ప్రజాశక్తి- భీమునిపట్నం : సముద్రంలో వేటకు వెళ్తుండగా అలల ధాటికి బోటు బోల్తా పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. సంబంధిత మత్స్యకారులు అందించిన వివరాల ప్రకారం.. జివిఎంసి మూడో వార్డు బోయివీధికి చెందిన మత్స్యకారులు కదిరి అప్పలరాజు, కాసరపు దుర్గారావు, కొక్కిరి కాశీడు, కె.పెంటరాజుతో పాటు మరో నలుగురు ఆదివారం తెల్లవారుజామున వేటకు వెళ్లారు. ఈ క్రమంలో అలల ధాటికి బోటు బోల్తా పడింది. సముద్రంలో పడిన 8 మంది మత్స్య కారులు ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. తెప్ప, ఇంజను దెబ్బతిన్నాయి. 2 వలలు సముద్రంలో కొట్టుకు పోయాయి. సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం జరిగిందని తెప్ప యజమాని కదిరి అప్పలరాజు వాపోయారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని మత్స్యకార నాయకులు కదిరి ఎల్లాజీ కోరారు.

బీచ్‌లో స్వచ్ఛ భారత్

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక బీచ్‌లో ఆదివారం విద్యార్థులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఎబివిపి ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో కన్వీనర్ ఎల్.అచ్చిబాబు, బి.వంశీ, సుశాంత్, ప్రవీణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

గీతం ప్రవేశాలకు అనూహ్య స్పందన

అడ్మిషన్ల కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు

ప్రజాశక్తి-మధురవాడ : గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన అడ్మిషన్ కౌన్సెలింగ్‌కు అనూహ్య స్పందన లభించింది. గీతంలో ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, ఫార్మశీ, నర్సింగ్, ఫిజియోథెరిపి తదితర వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్‌సి, బిఎ, బికామ్ డిగ్రీ కోర్సులకు ఈ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి హజరైన విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ప్రసంగించారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా గీతం కోర్సులను రూపకల్పన చేయడంతో పాటు నిపుణులైన బోధన సిబ్బందిని నియమించామని తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి ఏటా రూ.50 కోట్ల స్కాలర్‌షిప్‌ల రూపంలో అందజేస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో అధునాతన ప్రయోగశాలలతో పాటు రూ.100 కోట్లతో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. విద్యార్థి గీతంలో ప్రవేశం పొందినప్పటి నుంచి డిగ్రీ అందుకుని వెళ్లేంతవరకు మార్గదర్శకం చేసేలా గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ద్వారా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యార్థులలో స్టార్టప్ సంస్కృతిని పెంచడానికి వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. గీతం చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల చదువు గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేలా విద్యార్థి హజరు, మార్కుల వివరాలు, హస్టల్‌లో వారు తీసుకునే ఆహారం వరకు పూర్తి సమాచారాన్ని గీతం వెబ్‌సైట్ ద్వారా తెలుసుకునే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేశామన్నారు. అధ్యాపకుల తరగతుల రికార్డింగ్ పాఠాలు, గీతం గ్రంథాలయంలోని ఈ-రిసోర్సెస్‌ను ఇంటి నుంచి, వసతి గృహాల నుంచి చదివే వీలు కల్పిస్తున్నామన్నారు. గీతం ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ డిప్యూటీ డైరక్టర్ నవీన్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా లక్ష మంది పైగా గీతం పూర్వ విద్యార్థులు కీలక పదవులలో ఉన్నారని ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకం చేయడానికి వారి సహకారం తీసుకుంటున్నామన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అడ్మిషన్ల విభాగం అధికారులు, సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆదివారం జరిగిన కౌన్సెలింగ్‌లో ఇంటర్మీడియట్ తత్సమాన కోర్సులు పూర్తిచేసిన వారికి బిఎస్సీ బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, స్టాటస్టిక్స్, బిసిఎ, ఫిజియోథెరిపి, బిఫార్మశీతో పాటు బిఎ ఎల్‌ఎల్‌బి, బిబిఎ, బిఎలో ఎకనామిక్స్, హిస్టరీ, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్, సోషియాలజి కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు పారా మెడికల్ కోర్సులైన ఆప్టోమెట్రి, మెడికల్ ల్యాబ్‌టెక్నాలజీ, ఎమర్జెన్సి మెడికల్ టెక్నాలజీ, రీనల్ డయాలసిస్ టెక్నాలజీ కోర్సులకు ప్రవేశాలు కల్పించారు. డిగ్రీ తత్సమాన అర్హత గల వారికి ఎమ్మెస్సీ డేటా సైన్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, కెమిస్ట్రీ కోర్సులలో ప్రవేశం కల్పించారు.

నేరాలు ఘోరాలు

22 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని శ్రీరాంపురం వై జంక్షన్‌లో శనివారం రాత్రి స్థానిక ఎస్ఐ డి.నాగేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలో బైక్‌పై తెస్తున్న 22కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి వి. సుబ్బరాజు తెలిపారు. పోలీసుల వాహన తనిఖీలను గమనించిన బైక్‌పైవస్తున్న ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు యత్నించగా, పోలీసులు వెంబడించి ఒకరిని పట్టుకున్నారు. నిందితుడి నుంచి 22కిలోల గంజాయి, మోటార్ సైకిల్, రూ.6500 నగదును స్వాధీనం చేసుకుని ఆదివారం చోడవరం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామని, నిందితుడికి ఈనెల21 వరకు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా అన్నానగర్ తెల్లమంగళం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఇక్కడ తక్కువ ధరకు దొరికే గంజాయిని కొనుగోలు చేసి, అక్కడ ఎక్కువరేటుకు అమ్మి, తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన కోసం ఆశతో ఈ అక్రమానికి పాల్పడ్డారన్నారు. గడిచిన ఆరు నెలల కాల వ్యవధిలో 31 ఎన్‌డిపిఎస్ కేసులు నమోదు చేసి, 777 కేజీల గంజాయిని సీజ్ చేసి, 81 మందిని అరెస్టు చేశామని, ఇద్దరిపై పీడీ యాక్ట్ నమోదు చేశామన్నారు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకట్టవేసేందుకు ప్రత్యేక నిఘాపెట్టడంతోపాటు చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. యువత పెడదోవ పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. సిఐ ఎస్.తాతారావు ఎస్ఐ నాగేంద్ర ఉన్నారు.

పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన శివ తదితరులు

ఒఎస్‌జి ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని గంబీరం పంచాయతీ బోయపాలెంలో ఒఎస్‌జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ దళాల ఆధ్వర్యాన సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ, రెండేళ్ల కాలంలో ఫౌండేషన్ ద్వారా 31 రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి 1820 యూనిట్ల రక్తం అందించినట్లు చెప్పారు. మండలంలో సుమారు 35 పైచిలుకు వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యపరీక్షలు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులను, రిటైర్డ్ సైనికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంభీరం మాజీ సర్పంచ్ వానపల్లి ముత్యాలరావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీను, వైస్ ఎంపిపి బొట్ట రామకృష్ణ, ఎంపిటిసి మాజీ సభ్యులు ఉప్పాడ సురిరెడ్డి, దల్లి రాంబాబు, డాక్టర్ ఎంఎస్.స్వోరుప్, వినోద్‌బాలు, ఫౌండేషన్ సభ్యులు త్రినాధ్, వరహాలరావు, అరవింద్, గోవింద్, చందు, అనీల్, తేజ, మహేష్, ప్రసాద్, సురేష్, యుగంధర, శ్రీను, సునీల్, వెంకట్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి రాంబాబు

ఎంపిపి రాంబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- పద్మనాభం : బాలల అనాధాశ్రమాల్లో పద్మనాభం ఎంపిపి కె.రాంబాబు ఆదివారం పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ప్రేమ వెలుగు బాలల సంరక్షణ కేంద్రం, మన కుటుంబం బాలల సంరక్షణ కేంద్రం పిల్లల మధ్య ఆయన కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. విఎస్‌ఆర్ కలెక్షన్, బిఎన్‌డబ్లు ఫుడ్ బ్యాంక్ వద్ద 100 మందికి భోజనం ఏర్పాట్లు చేశారు. అనాథ బాలలకు అల్పాహారంతో పాటు స్నాక్స్ పంపిణీ చేశారు. పద్మనాభం వైసిపి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు కోరాడ లక్ష్మణ ఆధ్వర్యాన ఎంపిపి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులందరూ కేకులు తెచ్చి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఎస్.గిరిబాబు, పలు గ్రామాలు నాయకులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు 'గంగవరం' దీక్షలు

ప్రజాశక్తి -గాజువాక : కనీస వేతనం కోసం అదాని గంగవరం పోర్టు కార్మికులు చేపట్టిన దీక్షలు ఆదివారం నాటికి ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలనుద్దేశించి సిపిఎం స్టీల్ జోన్ కార్యదర్శి శ్రీనివాసరాజు మాట్లాడుతూ, కార్మికుల పట్ల అదాని గంగవరం పోర్టు యాజమాన్యం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. గంగవరం పోర్టులో చట్టాలు అమలు చేయడం లేదని, ప్రశ్నించిన కార్మికులపై చార్జిషీట్లు, మెమోలు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. గంగవరం పోర్టు నిర్మాణంలో తమ ఇళ్ళు, భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు పేరుకే పర్మినెంట్ ఉద్యోగాలని, కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు చెల్లిస్తున్నారని తెలిపారు. అదాని గంగవరం పోర్టులో ఉద్యోగ విరమణ పొందిన పోలీసు ఉన్నతాధికారులను నియమించి పోలీసుల అండదండలతో కార్మికుల పైనా, కార్మిక సంఘాలపైనా యాజమాన్యం నిర్బంధాలకు పూనుకుంటుందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్ మాట్లాడుతూ, అక్రమంగా తొలగించిన కార్మికుల విధుల్లో తీసుకోవాలని, కనీస వేతనం రూ.36 వేలు, బేసిక్ రూ.22 వేలుతో కలిపి డిఎ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటాన్ని అణిచివేయాలని చూస్తే సిఐటియు చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ నాయకులు సత్యనారాయణ, ఎల్లేటి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

సాహిత్యంతో చైతన్యం

ప్రజాశక్తి-సీతమ్మధార : సామాజిక చైతన్యం కలిగించే శక్తి సాహిత్యానికి ఉందని ప్రముఖ కవి రచయిత దండే రాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ డిఎస్‌వి.రామశర్మ తెలిపారు. విశాఖ సంస్కృతి మాసపత్రిక ఆధ్వర్యాన బాలల ఉగాది కథల పోటీల్లో విజేతలైన రచయితలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సభాధ్యక్షులు విశాఖ సంస్కృతి సంపాదకులు సన్యాసిరావు మాట్లాడుతూ, గడచిన 11 సంవత్సరాలుగా పత్రిక ద్వారా పాఠకులకు ఉత్తమ సాహిత్యాన్ని అందించడమే కాకుండా తెలుగు భాష సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం బాలల కథల పోటీల విజేతలకు రామశర్మ నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రామశర్మ మాట్లాడుతూ అక్షరాలతో సమాజాన్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత రచయితలపై ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యలను ఎత్తిచూపుతూ వాటికి పరిష్కార మార్గాలను చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రచయితలు, కవులు పాల్గొన్నారు.

ఒడిశాలో 'అప్పన్న క్షేత్రం మహత్యం' ముద్రణ

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచల దేవస్థానం క్షేత్ర మహత్యాన్ని తెలియజేసే పుస్తకాన్ని డిపి రామచంద్రాచార్యులు తెలుగులో రచించిన పుస్తకాన్ని ఒడిశాలో అనువదించి దాసుడు బాబు భక్తుడు సాయికుమార్ సహాయంతో ముద్రించిన పుస్తకాన్ని ఆదివారం దేవస్థానం ఇఒ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర మహత్యం పుస్తకాన్ని ఒడిశాలో అనువదించడం వల్ల ఒడిశా భక్తులకు అప్పన్న ఆలయంలో జరిగే విశేషాలు, క్షేత్ర విశేషాలు విపులంగా తెలుస్తాయన్నారు. ఈ పుస్తకం ఒడిశా భక్తులకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ పుస్తకావిష్కరణలో ఎఇఒలు భ్రమరాంబ, రమణమూర్తి, పర్యవేక్షకులు సునీల్ ఎఇ హరిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎయు వీసీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కాయల వెంకటరెడ్డి తదితరులు

బొత్స, ఎయు వీసీకి కాయల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతమ్మధార : విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి పివిజిడి.ప్రసాద్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరంలో బొత్స సత్యనారాయణను, ఎయులో వీసీని కలిసి సత్కరించారు.

గంట్ల శ్రీనుబాబు కుటుంబానికి మంత్రి అమర్‌నాథ్ పరామర్శ

ప్రజాశక్తి-సింహాచలం: జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తండ్రి తాతారావు ఇటీవల మృతి చెందిన చెందడంతో ఆ కుటుంబాన్ని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆదివారం పరామర్శించారు. తాతారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళ అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గంటల తాతారావుకు తన తండ్రితో ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. శ్రీనుబాబును డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు ఫోన్లో పరామర్శించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఆరిలోవ : 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీరాజశేఖర్ ఆధ్వర్యాన జిజి ఆసుపత్రి సౌజన్యంతో వివేకానందనగర్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదర్శనగర్, డెయిరీఫారం, రవీంద్రనగర్, ఇందిరానగర్ పరిసర ప్రాంతాల నుంచి సుమారు 200 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శివ, గీతాశివ, వార్డు టిడిపి నాయకులు గాడు అప్పలనాయుడు, కెతా సత్యనారాయణ, వెంకట రామారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని పాలవలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా బీజామృతంతో విత్తనశుద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రీజనల్ అధికారులు ప్రకాష్, హేమసుందర్ బీజామృతంతో విత్తన శుద్ధి పై గ్రామంలో ఉన్న మహిళా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి రామారావు, ఐసిఆర్‌పిఎస్ పాల్గొన్నారు.

సెలెస్ట్ భవన యజమానుల నిరసన

ధర్నా చేస్తున్న ఫ్లాట్ ఓనర్స్

ప్రజాశక్తి- గాజువాక : కనీసం సౌకర్యాలు లేవంటూ గాజువాకలోని సెలెస్ట్ అపార్ట్‌మెంట్ నివాసితులు ఆదివారం బిల్డర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. రూ.లక్షలు, రూ.కోట్లు పెట్టి ఫ్లాట్స్ కొన్న తరువాత బిల్డర్ మాయాజాలానికి మోసపోయామంటూ వాపోయారు. సెలెస్ట్‌లో కమర్షియల్ నిర్మాణం చేసి సొమ్ము కాజేసిన బిల్డర్ బయట వ్యక్తులకు తమ ఫ్లాట్ల ముందు నుంచి రహదారి ఇవ్వడం దారుణమన్నారు. సెలెస్ట్ లోపలకు రావడానికి ప్రధాన గేటును ఇప్పటికీ నిర్మించలేదని తెలిపారు. బిల్డర్ లోపల గేట్లు పెట్టడం, రూ.కోట్లు పెట్టి కొన్న ఫ్లాట్ల యజమానులకు హద్దులు పెట్టడం, బయటకి వచ్చే దారులకు తాళం వేయడం వంటివి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. టవర్ -ఎల్ ఫైర్ సేఫ్టీ శూన్యం అని, మురుగు నీరు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, ఫైర్ పంప్స్ నిర్వహణ లోపం చాలా అధ్వానంగా ఉన్నాయన్నారు. తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.

అడ్డగోలు బదిలీలు నిలిపేయాలి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి- మాధవధార : ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇటీవల చేపట్టిన అడ్డగోలు బదిలీలను నిలిపేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కోటాన శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా శాఖ సమావేశం మాధవధార జివిఎంసి పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటాన శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లాలో నూతనంగా ఏర్పడిన మండలాలకు నియమితులైన ఎంఇఒలకు డిడిఓ నెంబర్లను కేటాయించి, మండలంలోని ఉపాధ్యాయులకు జీతాలు ఏర్పాటుచేయాలని కోరారు. విశాఖ జిల్లాలోని మైదాన ప్రాంతాల నుంచి ఏజెన్సీ పాఠశాలలకు బదిలీ చేసిన ఉపాధ్యాయులను తిరిగి మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలని, ఎయిడెడ్ యాజమాన్యం నుంచి ప్రభుత్వ లోకల్ బాడీ యాజమాన్యంలో విలీనమవుతున్న ఉపాధ్యాయులను మున్సిపల్ పాఠశాలల్లో నియమించాలని, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఇంక్రిమెంట్లు మంజూరు చేయడంతో పాటు ఎఎస్ స్కీమ్‌లో మూల వేతనాలు ఫిక్స్ చేసే ఉత్తర్వులను ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వెంకటపతిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి ఎస్.పెద్దినాయుడు, ఉపాధ్యాయులు సనపల ఉమాపతి, సబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ధరలు కొండెక్కాయి : గణబాబు

రైతు బజార్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : అల్లం, పచ్చిమిర్చి, టొమాటా ధరలు కొండెక్కి కూర్చున్నాయని విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గోపాలపట్నం రైతు బజార్లో ఆదివారం ఉదయం ఆయన పర్యటించారు. వినియోగదారులతో ముచ్చటించారు. టమోటా కోసం క్యూలో నించుంటే ఆ రోజు కూలిపోతుందని ఒక వినియోగదారుడు ఎమ్మెల్యే వద్ద వాపోయాడు. ఆధార్ కార్డు పట్టుకొని టమోటా కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు. మిర్చి, అల్లం ఇతర కూరగాయలు ధరల విపరీతంగా పెరిగాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం కూరగాయల ధరలను నియంత్రించలేకపోయిందని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి టమోటా ధరను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-సీతమ్మధార : నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రౌడీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. క్రమశిక్షణతో ఎవరు పని వారు చేసుకోవాలని, అనవసర విషయాల్లో తలదూర్చడం, సెంటిమెంటల్ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్వారకా పోలీస్‌స్టేషన్ పరిధిలో సిఐ సింహాద్రినాయుడు రౌడీలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎక్కడికి వెళ్ళినా స్టేషన్‌లో చెప్పాలని, అనవసరంగా గొడవల్లో తలదూర్చకుండా ఉండాలని సూచించారు.

వాహన తనిఖీలు

ప్రజాశక్తి-సీతమ్మధార : అక్కయపాలెం దొండపర్తి పరిసర ప్రాంతాల్లో నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ వాణిశ్రీ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు, నాలుగు చక్రాల వాహనాల్లో బెల్టులు ధరించి ప్రయాణించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడవద్దన్నారు.

11వ వార్డులో టిడిపి మ్యానిఫెస్టో ప్రచారం

ప్రజాశక్తి - ఆరిలోవ : తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు 11వ వార్డు టిడిపి అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యాన ఆదివారం గాంధీనగర్, శ్రీరామనగర్ ప్రాంతాల్లో టిడిపి ఎన్నికల మేనిఫెస్టోపై ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మూది అప్పారావు, ఎం.కృష్ణంరాజు, ఆదినారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

23న కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మూడవ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 23వ తేదీన ఆనందపురం మండలం కింగ్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఛాంపియన్స్ ఆర్గనైజర్ వాసుపల్లి శ్రీహరి తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల కరాటే బృందాలు, ఆయా జిల్లాల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, స్టైల్ చీఫ్‌లు, కోచ్‌లు పాల్గొంటారని పేర్కొన్నారు. చీఫ్ రిఫరీగా కోలా ప్రతాప్ కుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ మేరకు బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు పి.బాలకృష్ణ, సిహెచ్.వెంకట్, జిల్లా కోశాధికారి డి.గోవిందయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంగన్‌వాడీల ధర్నా

అంగన్వాడీల 36 గంటల ధర్నాకు సిద్ధమైన వేదిక

ప్రజాశక్తి -అనకాపల్లి : తమ సమస్యల పరిష్కారానికి స్థానిక కలెక్టరేట్ వద్ద ఈ నెల 10,11తేదీల్లో సోమ మంగళవారాల్లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టే 36గంటల ధర్నాకు అంతా సిద్ధమైంది. 200 మంది ఆందోళనలో పాల్గొనేలా భారీ వేదిక సిద్ధం చేశారు. తమ సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వానికి ఎన్ని వినతులు సమర్పించినా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఈ భారీ ఆందోళనకు అంగన్వాడీలు సిద్ధమైన సంగతి తెలిసిందే. 36 గంటల పాటు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో అంగన్వాడీ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శంకరరావు, జి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు.

36 గంటల ధర్నాను జయప్రదం చేయండి.

కె.కోటపాడు : తమ సమస్యల పరిష్కారానికి 10.11 తేదీలలో కలెక్టరేట్ వద్ద చేపట్టే 36గంటల ధర్నాను జయప్రదం చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి. కుమారి కోరారు. ఆదివారం మాట్లాడుతూ కోర్కెల దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉద్యుత పోరాటాలకు అఖిలభారత కమిటీ పిలుపుమేరకు ఈ ధర్నా చేపడుతున్నట్లు వెల్లడించారు. విపక్షనేతగా పాదయాత్రలో సిఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామన్న మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ఉద్యోగభద్రత, పనిభారం తగ్గింపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రభుత్వ పథకాల వర్తింపు వంటి సౌకర్యాలతోపాటు సుప్రీంకోర్టు సూచనల మేరకు గ్రాట్యుటీ చెల్లించాలని కోరారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ వంటి అనేక యాప్‌లతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని, సాంకేతిక సమస్యతో అవి పనిచేయకపోయినా, అంగన్వాడీలనే బాధ్యులను చేస్తూ మెమోలు ఇస్తూ, జీతాలు కట్ చేస్తామని ఉన్నతాధికారులు హెచ్చరించడం దుర్మార్గమన్నారు.

పరవాడ: కలెక్టరేట్‌ల వద్ద ఈనెల 10,11తేదీల్లో చేపట్టే 36గంటల ఆందోళన విజయవంతం చేయాలని సబ్బవరం ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి ఎం రమణి కోరారు. ఆదివారం లంకెలపాలెంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, అంగన్వాడీలకు కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని, ఇఎస్ఐ,పిఎఫ్, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలను కల్పించాలని, మినీ అంగన్వాడీలకు మెయిన్ అంగన్వాడీ టీచర్లులాగా వేతనాలు, సౌకర్యాలను కల్పించాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, బి దేవి, అన్నాలక్ష్మమ్మ పాల్గొన్నారు.

పరవాడలో మాట్లాడుతున్న ఎం.రమణి

ఓటమి భయంతోనే వైసిపి దొంగ ఓట్ల నమోదు

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

ప్రజాశక్తి -అనకాపల్లి : ఓటమి భయంతోనే వైసిపి దొంగ ఓట్లను నమోదుకు పాల్పడుతోందనిమాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. ఇంటింటా ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేసి, దీని గుట్టురట్టు చేయాలని, ఓటరు కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో 83వ వార్డు ఇన్‌ఛార్జి బొద్దపు ప్రసాద్ అధ్యక్షతన వార్డు టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు..ఈ సందర్భంగా 18ఏళ్లు నిండిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో 83వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'అమరావతిని విచ్ఛిన్నం చేసిన జగన్'

ప్రజాశక్తి-అనకాపల్లి : అమరావతిని విచ్ఛిన్నం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆరోపించారు. ఆదివారం స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత రాజధాని కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా 34 వేల ఎకరాల భూమిని 29 వేల మంది రైతులు అమరావతికి భూములిస్తే, మూడు రాజధానులను తెరపైకి తెచ్చి, రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రాను మార్చేయడంతోపాటు, 1300 రోజులుగా ఉద్యమిస్తున్న అమరావతి రైతులను అనేక అవస్థలకు గురిచేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు అమరావతికే ఒకే చెప్పిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన వెంటనే మాటను మార్చేసి, అమరావతిని ఎలాగైనా విచ్ఛిన్నం చేయాలని, కొత్తగా ఆర్ జోన్5ను తెచ్చి పేదల పేరుతో నాటకాలు ఆడుతున్నారన్నారు. అమరావతిలో తమ కార్యాలయాలు పెట్టేందుకు 140 కేంద్ర ప్రభుత్వ సంస్థలు ముందుకు వస్తే వాటికి రహదారిని వేయకుండా వైసిపి ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. ఎన్ని కుతంత్రాలు చేసినా రాజధాని అమరావతిని మార్చలేరని స్పష్టం చేశారు.

410 మందికి కంటి పరీక్షలు

కంటి అద్దాలను అందజేస్తున్న దొరైస్వామి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఆధ్వర్యంలో ఆదివారం బ్రాండిక్స్ ఆవరణలో నిర్వహించిన 110వ ఉచిత కంటి వైద్య శిబిరంలో 410 మందికి నేత్ర పరీక్షలు చేశారు శిబిరానికి 600 మంది కంటి రోగులురాగా, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొని వైద్యపరీక్షలు చేశారు. వారిలో 257 మందికి ఉచితంగా కంటి అద్దాలను బ్రాండిక్స్ ఇండియా పాట్నర్ దొరస్వామి అందజేశారు. 87 మందికి మందులు పంపిణీ చేశారు. 52 మంది కంటి రోగులను కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాలని వైద్యులు సూచించారు వైద్య శిబిరానికి వచ్చిన కంటి రోగులకు మజ్జిగ ఫలహారాలు భోజనం సదుపాయాన్ని కల్పించారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే బ్రాండిక్స్ ముఖ్య ఉద్దేశమని, సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగాఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.

బిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం

ఐక్యంగా ఉండాలని ప్రతిజ్ఞ చేస్తున్న బిసినేతలు

ప్రజాశక్తి -అనకాపల్లి : బిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధించగలమని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. ఆదివారం స్థానిక విజయ రెసిడెన్సిలో ఉత్తరాంధ్ర బిసి సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మొల్లి రమణబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ బిసి సంఘాలు చాలా ఉన్నాయని, వాటి ఐక్యతే ముఖ్యమన్నారు. బిసిల హక్కుల కోసం ఒక నాయకుడు ఒక పత్రికాధినేత కోర్టులో అప్పీలు చేయబోతే, పేపర్‌పై సంతకం పెట్టడానికి ఒక్క బిసి నేతైనా ముందుకు రాకపోతే సిగ్గుచేటన్నారు. కలిసికట్టుగా ముందుకు సాగితేనే బిసిల బలం, కేంద్రానికి, రాష్ట్రానికి తెలుస్తుందన్నారు. కులాలుగా విడదీసి వేర్వేరు కార్పొరేషన్ కాకుండా, ఒక్కటిగా బిసికార్పొరేషన్ ఏర్పాటు చేసి, వాటికి అవసరమైన నిధులు, అధికారాలను సమకూర్చి, తద్వారా ప్రతి బిసి కులానికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిసి ఫెడరేషన్ నాయకులు విల్లూరి పైడారావు మాట్లాడుతూ బిసిల ఐక్యతకు అందరం కృషి చేయాలన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్, బిసి జనగణన జరగాలని కోరారు. సభాధ్యక్షులు రమణబాబు, బైరా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ నాయకులు బొడ్డేడ అప్పారావు, చింతకాయల ముత్యాలనాయుడు, బిసి సంక్షేమ సంఘం ఇన్‌ఛార్జి నమ్మి అప్పలరాజు, ఉత్తరాంధ్ర జిల్లాల వైస్ ప్రెసిడెంట్ పిల్లల శంకర్, కొండ్రపు కృష్ణ నాయుడు, ఉత్తరాంధ్ర మహిళా కార్యదర్శి కొండ్రపు ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

'వీరభద్రగుట్ట' నవలావిష్కరణ

నవల ఆవిష్కరణలో పాల్గొన్న రచయితలు

ప్రజాశక్తి - యలమంచిలి :అనకాపల్లికి ప్రాంతానికి చెందిన 27 మంది రచయితలు 'అనకాపల్లి సాహితీ మిత్రులు' పేరుతో యలమంచిలిలో కొలువైన వీరభద్రస్వామి ఆలయంపై రాసిన గొలుసుకట్టు నవల వీరభద్రగుట్ట ఆవిష్కరణ ఆదివారం కోమటిపేటలోని ఆలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గాలి లలితప్రవల్లిక మాట్లాడుతూ ఎక్కడెక్కడి వారో కలిసి తమ ఊహా జనిత కథనాలతో పాఠకుల్ని రక్తి కట్టించేలా నవల రచించిన తీరు ఆనందం అమోఘమన్నారు. కథనానికి బీజం పోసిన రిటైర్డ్ లెక్చరర్, ప్రముఖ రచయిత చక్రపాణి, స్థానిక చారిత్రక అంశాలను అందించిన ఆడారి వెంకటరమణలను రచయితలు అభినందించి సత్కరించారు. ఆవిష్కరించిన పుస్తకాన్ని వీరభద్రస్వామికి సమర్పించారు. అనంతరం ఇష్టాగోష్టి జరిగింది. కార్యక్రమంలో అమరజ్యోతి, జివిఎల్ఎన్‌శాస్త్రి, దీపశిఖ, ములుగు లక్ష్మీ మైథిలి, అర్చకులు జగదీశ్ పాల్గొన్నారు.

నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం

క్లబ్ వ్యవస్థాపకుడు అల్వార్ దాస్‌కు నివాళులు అర్పిస్తున్న వాకర్స్

ప్రజాశక్తి -అనకాపల్లి : నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వాకర్ 101 గవర్నర్ ఉప్పలపాటి శుభ అన్నారు. ఆదివారం స్థానిక వివేకానంద ఫంక్షన్ హాల్‌లో యల్లపు సత్యనారాయణ అధ్యక్షతన వాకర్స్ ఇంటర్నేషనల్ మూడవ కేబినెట్ సమావేశంలో క్లబ్ వ్యవస్థాపకులు సుంకర ఆల్వార్ దాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వాకర్ రాపేటి నారాయణరావు స్వాగతోపన్యాసం చేశారు. జిల్లాలో వాకర్స్ క్లబ్ బలోపేతానికి కృషి చేయాలని అతిథులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కల్యాణి నృత్య సంగీత అకాడమీ చిన్నారుల భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో వాకర్ 101 సభ్యులు ఎహెచ్ఎన్ వెంకటరావు, డాక్టర్ డిడి నాయుడు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి రెడ్డి, ఆర్‌సి 5 డాక్టర్ కె విష్ణుమూర్తి, సిహెచ్ జ్యోతి, కేబినెట్ కార్యదర్శి ఎస్. ఐసాక్, సెక్రెటరీ జనరల్ ఆర్.సత్యనాథం, అడిషినల్ సెక్రటరీ జనరల్ కె.ద్వారకానాథ్, ఇంటర్నేషనల్ కౌన్సిల్ జనరల్, ఎం. రాంజీ, కోశాధికారి పి మహలక్ష్మి, జిల్లా క్యాబినెట్ కోశాధికారి సిహెచ్. పద్మావతి, అనకాపల్లి వాకర్ అధ్యక్షులు యల్లపు సాంబశివరావు(శివ), కార్యదర్శి భీశెట్టి రామకృష్ణ, కోశాధికారి రాపేటి నారాయణ రావు, కర్రి హనుమంతరావు, ఎంటి రామారావు, సానా త్రినాధ్, ఆడారి మల్లికార్జునరావు, టిఎస్ అప్పారావు, బొడ్డేడ శేషు, 150 వాకర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి -చోడవరం : స్థానిక వెంకటేశ్వర ఆలయంలో వెంకటేశ్వర స్వామి ఆరాధనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసమారాధన జరిగింది.. ఉత్సవాలకు సహకరించిన ఆలయ కమిటీ ఛైర్మన్ కందర్ప గౌరీశంకర్‌ను ఆలయ ప్రధాన అర్చకులు శాంతా రామాచార్యులు, ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వాసు, ఉప్పల బాబు పాల్గొన్నారు.

అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

అన్నవరం యువత సేవాభావం

◆ రైతుల కోసం సొంత నిధులతో స్వచ్ఛందంగా వంతెన నిర్మాణం

◆ చేదోడుగా నిలిచిన మహిళా రైతు కూలీలు

బ్రిడ్జి నిర్మాణంలో శ్రమిస్తున్న యువత, మహిళలు

ప్రజాశక్తి- చోడవరం రూరల్ : ప్రభుత్వాలెన్ని మారినా, అధికారులు, నేతలు ఎందరు వచ్చినా అక్కడి రైతుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. పంటపొలాలకు వెళ్లాలంటే రైవాడ వాగు దాటేందుకు సీజన్‌పొడుగునా నానా యాతన పడక తప్పని పరిస్థితి. దీనిపై ఎందరెందరికీ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనికరించని దుస్థితి. ఈ నేపథ్యంలో రైతుల కష్టాలపై ఆ గ్రామ యువత స్పందించింది. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురుచూసే కన్నా, తామే సొంతంగా కొన్ని నిధులను సమీకరించి తాత్కాలిక వంతెన నిర్మాణం చేపట్టారు. ఆ గ్రామంలోని మహిళా రైతు కూలీలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సాయం అందించారు. ఎట్టకేలకు రైతుల వంతెన సమస్యలకు తాత్కాలిక మోక్షం కలిపించారు. వివరాలివి.

చోడవరం మండలం అన్నవరం వెంకయ్య గారి పేటలో రైతులు పొలాలకు వెళ్లాలంటే రైవాడ వాగు దాటేందుకు అనాదిగా నానా అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురిస్తే, ఉధృతంగా ప్రవహించే వాగును దాటి వెళ్లేందుకు వీలు లేని పరిస్థితి ఉంది. దీంతో రైతులు, కూలీలు చాలా ఇబ్బందులకు గురయ్యేవారు. దీనిపై నేతలు, అధికారులకు స్థానిక రైతులు, ప్రజలు అనేకసార్లు మొరపెట్టుకున్నా స్పందన లేని పరిస్థితి, ఎన్నో ప్రభుత్వాలు, నేతలు,అధికారులు మారినా అన్నవరం రైతుల గోడు పట్టించుకునే నాధులే లేకుండా పోయారు. దీంతో వర్షాకాల సీజన్‌లో వాగును దాటేందుకు కరెంటు స్తంభాలతో తాత్కాలిక వంతెనను ఏర్పాటు చేసుకుని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని దాన్ని బిక్కుబిక్కుమంటూ దాటుతూ వచ్చేవారు. కొందరైతే స్తంభాల వంతెనపై నుంచి పడి, క్షతగాత్రులైన పరిస్థితి ఉన్నా, ఏ ఒక్కరూ కనికరించే పరిస్థితిలేదు. రైతుల బాధలను చూసి అప్పట్లో కొందరు ముందుకొచ్చి పిల్లర్ల వరకు వంతెన పనులు చేపట్టినా, అవి కూడా అసంపూర్తిగానే మిగిలిపోయాయి.

యువకుల కృషితో తాత్కాలిక వంతెన

ఎందరెందరికో మొరపెట్టుకున్నా ఏ ఒక్కరూ స్పందించని పరిస్థితుల్లో విసుగు చెందిన స్థానిక యువత, రైతుల కష్టాలకు విముక్తి కలిగించాలని ముందుకొచ్చారు. అన్నవరం గ్రామంలోని ఆర్మీ శ్రీను, పెచ్చెట్టి నాయుడు, గూటాల పైడిరాజు, పుల్లేటి శంకర్, అర్జున, బుజ్జి ,నేమాల నాయుడు, ఎర్రంశెట్టి చిన్న, పుల్లేటి గంగాధర్, మరికొందరు యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి, తమ సొంత నిధులతో వంతెన పూర్తి చేయాలని సంకల్పించారు వీరి సంకల్పానికి ముగ్ధులైన గ్రామానికి చెందిన 40 మంది మహిళా రైతు కూలీలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి, యువతకు చేదోడు వాదోడుగా పనిలో సహాయం చేశారు. యువకులు, మహిళలు సమిష్టి కృషితో అసంపూర్తిగా ఉన్న పిల్లర్లపై కాంక్రీట్‌తో దఢమైన తాత్కాలిక వంతెనను ఏర్పాటు చేశారు. రైతులు, కూలీలు భయపడకుండా వాగు దాటేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.

వాగుపై చేపడుతున్న తాత్కాలిక వంతెన పనులు

పక్కవారికి కష్టమొస్తే ముఖం చాటేసి తప్పించుకు తిరిగే నేటి రోజుల్లో, రైతుల కోసం యువత ముందుకొచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహించడం, రైతన్నల కష్టాలు తీర్చేందుకు సొంతంగా నిధులను సమీకరించి, బ్రిడ్జి నిర్మించడంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. వీరికి 40మంది మహిళా కూలీలు చేదోడుగా నిలవడాన్ని పలువురు అభినందిస్తున్నారు. హామీలివ్వడం, ఆర్భాటాలు చేసే నేటి రాజకీయ నేతలు, చిత్తశుద్ధితో ప్రజాసేవ చేయాల్సిన అధికారులు..అన్నవరం యువత సేవాభావాన్ని చూసి సిగ్గుపడాలని కొందరు విమర్శిస్తున్నారు.

బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ నూతన కార్యవర్గం

ఎన్నికైన బెస్ట్ ఫ్రెండ్ క్లబ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-అనకాపల్లి : విశాఖ ఫైనాన్సర్ అండ్ బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ భవనంలో ఆదివారం బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. 2024-27 మూడేళ్లకు నూతన కార్యవర్గాన్ని బిఎస్ఎంకేజోగి నాయుడు అధ్యక్షతన ఎన్నుకున్నారు. నూతన చైర్మన్‌గా పిఎస్ అప్పారావు, గౌరవాధ్యక్షులుగా పెంటకోట నర్సింగరావు, అధ్యక్షులుగా బిఎస్ఎంకె.జోగినాయుడు, ఉపాధ్యక్షులుగా భీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శిగా పెంటకోట ప్రభాకరరావు, సహాయ కార్యదర్శిగా బుద్ధ శివ, కోశాధికారి బర్నికాన శ్రీను ఎన్నికయ్యారు. వీరితోపాటు గౌరవ సభ్యులుగా తొమ్మిది మందిని, సభ్యులుగా పదిమందిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని క్లబ్ సభ్యులు అభినందించారు.

పాల సొసైటీ పాలకవర్గానికి అభినందన

పాల సొసైటీ అధ్యక్షుడు రమణను అభినందిస్తున్న డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి-కె.కోటపాడు: మండలంలోని ఎ.భీమవరం పాల సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తాడి రమణ, ఇతర పాలకవర్గ సభ్యులను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అభినందించారు. ఆదివారం దేవరాపల్లి మండలం తారువ గ్రామంలోని మంత్రి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసిన సొసైటీ కార్యవర్గాన్ని, అధ్యక్షుడు దాడి రమణను ఉపముఖ్యమంత్రి అభినందించారు. గ్రామ సర్పంచ్ తర్ర నాగేశ్వరరావు, డైరెక్టర్లు తాడి నాగేశ్వరరావు, తర్రా మోహన్, మహేశ్, శంకరరావు, చందర్రావు, వల్లంశెట్టి రామారావు, తాడి శ్రీనివాసరావు, నాగులపల్లి సూర్యనారాయణ, తాడి సోమునాయుడు పాల్గొన్నారు.

విరాళాలతో ఆలయాల నిర్మాణం

ప్రజాశక్తి -అచ్యుతాపురం: మండలంలోని ఎం జగన్నాధపురం, తిమ్మరాజుపేట గ్రామాలలో ఆలయాల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఎం జగన్నాధపురం గ్రామంలో మహాలక్ష్మమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణాన్ని గ్రామస్తుల విరాళాలతో చేపడుతున్నారు. తిమ్మరాజుపేట గ్రామంలో మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రహరీ పనులు గ్రామ సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి బాపు నాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తుల విరాళాలతో చేపడుతున్నారు. తిమ్మరాజుపేట గ్రామంలో నల్లమారమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో రక్షణ గోడ పనులు ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు ఐఎస్ మహేశ్వరరావు గ్రామస్తులు విరాళాలతో చేపట్టారు

మంత్రి సీదిరిని కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజును ఆదివారం పలాసలో మండల పార్టీ అధ్యక్షులు కొలిమల్ల అచ్చంనాయుడు ఆధ్వర్యంలో స్థానిక నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛంఅందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమలో పెదపూడి ఎంపిటిసి రాము భవాని, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ అచ్యుత్, విశాఖపట్నం పోర్టు కాంట్రాక్టర్ రాజు పాల్గొన్నారు.

మంత్రి సీదిరి అప్పలరాజుతో వైసిపి నేతలు

ప్రజారోగ్య రక్షణకు వేదిక కృషి

విజయవంతంగా 41వ వైద్యశిబిరం

మాట్లాడుతున్న వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేటిరోజుల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షకు ప్రజారోగ్య వేదిక కృషి చేస్తోందని వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. కామేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక దొడ్డిరామునాయుడు భవన్‌లో ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో 41వ వైద్యశిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్త'లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ 2016 నుంచి ప్రతి రెండు నెలలకోసారి రెగ్యులర్‌గా వైద్యశిబిరాలను నిర్వహిస్తూ, బిపి, సుగర్, పక్షవాతం, ఫిట్స్ వంటి దీర్ఘకాలిక రుగ్మతలతో బాధపడుతున్న వారికి సేవలు అందించడం గర్వంగా ఉందన్నారు. ప్రజా ఆరోగ్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రెగ్యులర్‌గా వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంతో శ్రమకోర్చి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న స్థానిక వైద్యులు, నిర్వాహకులను అభినందించారు. డాక్టర్ సాంబమూర్తి, డాక్టర్ బి మీనేంద్ర కుమార్, కె.దివాకరరావు రోగులకు వైద్యపరీక్షలు చేశారు. ప్రజారోగ్య వేదిక మెడికల్ క్యాంపు నిర్వహకులు మళ్లచంద్రశేఖర్, కొల్లూరు శ్రీరామ్మూర్తి, కొణతాల త్రినాథ్, బి నూక అప్పారావు, ఎస్ రాజు, వివి శ్రీనివాసరావు, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు సీతారాం

ప్రజాశక్తి-ఆరిలోవ : విద్యార్థుల క్రమశిక్షణలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం అన్నారు. కృష్ణాపురంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం 'విద్యార్థుల క్రమ శిక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు విద్యార్థి దశ ఎంతో కీలకమని, ఈ దశను అన్ని కోణాల్లో తీర్చిదిద్దితేనే సార్ధకత చేకూరుతుందని తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యార్థులను పుస్తక పఠనం వైపు నూటికి నూరు శాతం మళ్ళించే ప్రణాళికలతో ఉపాధ్యాయులు అడుగులు వేయాలని సూచించారు. స్కూల్ ప్రిన్సిపల్ బికె.రమేష్ మాట్లాడుతూ, తమ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో పెరిగేలా వివిధ సమావేశాలు, సదస్సులు ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించి ప్రతిష్టను మరింత పెంచే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ, స్వారో సంస్థ ప్రతినిధి కనకరాజు, స్కూల్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గోవింద్, ప్రతినిధి నీలవేణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో అధికోత్పత్తి

అనకాపల్లిలో వరి విత్తనాలను శుద్ధి చేస్తున్నరైతులు

ప్రజాశక్తి -అనకాపల్లి : బీజామృతంతో విత్తన శుద్ధితో చీడపీడల నివారణతోపాటు అధికోత్పత్తి సాధించవచ్చని ప్రకతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ శిరసపల్లి అప్పలరాజు అన్నారు.ఆదివారం మండలంలోని వెంకుపాలెం, కుంచంగి గ్రామాలలో ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి వ్యవసాయం విధానంలో సాగు చేస్తున్న బీజామృతం తయారీ, వినియోగంపై అవగాహన కల్పించారు. బీజామతంతో విత్తన శుద్ధి చేసి నారుమడులలో చల్లారు. విత్తన శుద్ధి వలన నేలలోని క్రిమి కీటకాలు, విత్తనం ద్వారా సంక్రమించే శిలీంద్రాలు నాశనమై, మొలకశాతం కూడా పెరుగుతుందన్నారు. వెంకుపాలెం, కుంచంగి సర్పంచులు రాపేటి నాగేశ్వరరావు, పల్లెల నాగలక్ష్మి నాగేశ్వరరావు, వెంకుపాలెం రైతులు కాళ్ళ తేలయ్య బాబు, మహిళా రైతులు పాల్గొని విత్తన శుద్ధి చేసుకున్నారు.కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది కరణం వెంకటరమణ, మజ్జి సత్యారావు, ఎపి సిఎంఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజామృతం తయారీపై అవగాహన

కశింకోట : మండలంలో తాళ్లపాలెం యూనిట్ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం విధానంలో విత్తనశుద్ధికి బీజామృతం తయారీపై సంబంధిత సిబ్బంది అవగాహన కల్పించారు. బీజామృతంతో వరి విత్తనాలను శుద్ధి చేసుకుంటే, విత్తనం మొలక శాతం బాగుంటుందని, చీడపీడలు దరిచేరవని వివరించారు మొక్కలకు భూమి నుండి వచ్చే వేరు కుళ్ళు, కాండం తొలుసు పురుగు వంటివి రాకుండా పైర్లను కాపాడుతుందన్నారు. మండల ఇన్‌ఛార్జి డి రమణ, కె.దేవి పాల్గొన్నారు.

బిఎన్ రోడ్డులో కల్వర్టు మూసివేయడంతో..

వరి సాగు ప్రశ్నార్థకం

-200మంది ఆయకట్టు రైతులకు నష్టం-100 ఎకరాలకు సాగు నీరు కష్టమే..

కల్వర్టు ఇదే..

ప్రజాశక్తి-రోలుగుంట: చోడవరం నుంచి నర్సీపట్నం వెళ్లే బిటి రోడ్డులో కొత్తకోట గజాల కట్టు వద్ద ఉన్న కల్వర్టును మూసివేయడంతో ఈ ఏడాది 100 ఎకరాల్లో వరి సాగు ప్రశ్నార్థకంగా మారిందని తిమ్మరాజుచెరువు ఆయకట్టు చైర్మన్ కోట సత్యనారాయణ, ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా చోడవరం నుంచి వెలంకాయలపాలెం వరకూ ఆర్అండ్బి రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీనిలో భాగంగా కొత్తకోట గజాల కట్టు వద్ద ఉన్న కల్వర్టు శిధిలావస్థకు చేరడంతో నిర్మాణంకు రోడ్డు సగభాగం తీసివేశారు. దానికి నిర్మాణం చేపట్టక పోగా ఇటీవల కల్వర్టును గుత్తేదారుడు మట్టితో నీరు రాకుండా పూడ్చివేశారు. దీంతో, కంచుగుమ్మల రెవెన్యూ పరిధిలో తిమ్మరాజుచెరువు కింద ఉన్న 100 ఎకరాల భూమిలో ఈ ఏడాది వరిసాగు ఎలా జరుగు తుందని ఆయకట్టు రైతులు, నీటి సంఘం చైర్మన్ కోట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఉగ్గిన శ్రీనివాసరావు, డైరెక్టర్లు బెన్నయ్యదొర, మడ్డు శ్రీరామ్మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్అండ్బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న 100 ఎకరాలలో పైభాగాన 40 ఎకరాల భూమి సాగవుతుంది. ఈ కల్వర్టు మూసి వేయడంతో మిగతా దిగువ భాగాన ఉన్న 60 ఎకరాల భూమి బీడు భూమిగా మారనుందని వారు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు ఎక్కువ అయితే అర్ల, పనసలపాడు కొండ ప్రాంతాల నుంచి వచ్చే తివ్వలగెడ్డ నీరు, తిమ్మరాజు చెరువులో పడుతుంది. దీని అదనపు నీరు ఆ కల్వర్టు నుండే దిగువ ప్రాంతం నుండి కొమరవోలు ఆవలో చేరుతుంది. ఈ అదనపు నీటితో రోడ్డుపై భాగాన ఉన్న పొలాలు ముంపునకు గురవుతాయి. ఇలా 100 ఎకరాల్లో ఈ ఏడాది సాగు ప్రశ్నార్థక మవుతుందని రోలుగుంట, బోగాపురం, కొత్తకోట, కంచుగుమ్మల గ్రామాలకు చెందిన 200 మంది రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడనుందని రైతులు వాపోతున్నారు.

ఖాళీగా ఉన్న పోలాలు

మూసివేసిన కల్వర్టు

ఆర్అండ్బి, ఇరిగేషన్ అధికారులు స్పందించి గుత్తేదారునిపై చర్యలు తీసుకొని వచ్చే ఆగస్టు లోపు కల్వర్టు నిర్మాణం త్వరితగతిన నిర్మాణం చేపట్టకపోతే 200 మంది రైతులకు నష్టం వాటిల్లుతుందని, ఈ విషయాన్ని గ్రహించి న్యాయం చేయకపోతే వారంతా రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నీరు వెళ్లకుండా పూడ్చివేత తగదు

కొత్తకోట ఆర్అండ్బి దిగువ ఉన్న పై కల్వర్టు నిర్మాణం చేపట్టకుండా మదుము ద్వారా దిగువ ప్రాంతానికి నీరు వెళ్లకుండా పూడ్చివేయడం వల్ల 100 ఎకరాల భూమి వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది.

కె.సత్యనారాయణ, తిమ్మరాజుచెరువు నీటి సంఘం అధ్యక్షులు

రైతులకు తీవ్ర నష్టం

20 రోజుల ముందు కల్వర్టును జేసిబితో తీసివేశారు. మళ్లీ పూడ్చివేసి పై ప్రాంతాన ఉన్న నీరు దిగువ ప్రాంతానికి వెళ్లకుండా రైతులకు నష్టం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలి. అధికారులు స్పందించాలి.

ఉగ్గిన శ్రీనివాసరావు, తిమ్మరాజుచెరువు ఉపాధ్యక్షులు

రైతులకు తప్పని అవస్థలు

కల్వర్టు మూసివేయడంతో నాలుగు గ్రామాలకు చెందిన 200 మంది రైతులకు ఈ ఏడాది నష్టం జరుగుతుంది. దీంతో రైతులు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుంది. పంట పండక పోతే ఎలా బతుకుతారు.

వీరుకొండ బెన్నయ్యదొర, డైరెక్టర్

నెల రోజులైనా చేపట్టని పనులు

గుత్తేదారుడు అవగాహన రాహిత్యంతో రోడ్డు నిర్మాణపు పనులు చేపడుతున్నారు. వేసవిలో చేయవలసిన పనులు వర్షాకాలంలో చేస్తున్నారు. దీనికి తోడు దారిపొడవునా కల్వర్టు మట్టి తీయడమే నెల రోజులు గడుస్తున్నా పనులు ప్రారంభించక పోవడంతో వాహనదారులు రాత్రి సమయాల్లో పడి గాయాల పాలవుతున్నారు. పనులు చేపట్టాలి.

మడ్డు శ్రీరామ్మూర్తి, డైరెక్టర్

పనులు చేయిస్తున్న ప్రజాప్రతినిధులు

జోరుగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మునిసిపాలిటీలోని పెద్ద చెరువు గట్టుపై ఉన్న శివాలయం నుండి లారీ యార్డ్ వరకు చెత్తతో దుర్గంధం వెదజల్లుతుంది. ఈ రహదారిలో ప్రయాణించే ప్రయాణికులు, పాదచారులు ఇబ్బంది పడేవారు. ఈ విషయాన్ని 23వ వార్డ్ వైసిపి ఇంచార్జ్ కణితి అన్నపూర్ణ, వాసు దంపతులు మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో, జెసిబి, ట్రాక్టర్ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను పూర్తిగా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, ఈ ప్రదేశంలో ప్రసిద్ధమైన ఆలయాలు ఉన్నాయని, ఉదయం పూట ఎంతోమంది వాకింగ్ చేయడానికి వస్తుంటారని తెలిపారు. చెత్తతో అంటువ్యాధులు ప్రజలే అవకాశం ఉందన్నారు. ఇక్కడ చెత్త వేయకుండా వ్యాపారస్తులు, ఈ ప్రాంత నివాసితులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై చెత్త వేస్తే రూ.5 వేల వరకు జరిమానా విధించేం దుకు మున్సిపాలిటీ తరపున చర్యలు తీసుకుంటా మన్నారు. త్వరలోనే ఇక్కడ బోర్డులు ఏర్పాటు చేస్తామని, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు వైసిపి ఇన్చార్జ్ కణితి అన్నపూర్ణ, కణితి వాసు, కిల్లాడ లోవ, కొణతాల సత్తిబాబు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

రివార్డును అందజేస్తున్న ఎఎస్పి

కానిస్టేబుళ్లకు రివార్డు

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: ధీర్ఘకాలంగా పోలీసుల నుండి తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఇద్దరు కానిస్టేబుళ్ళకు ఏఎస్పి ఆదిరాజ్ రానా రివార్డు అందించారు. శనివారం సాయంత్రం నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో యస్.రాయవరం కానిస్టేబుల్ ఆర్.శివప్రసాద్, నక్కపల్లి కానిస్టేబుల్ యమ్.మహేష్లకు రివార్డులను అందజేశారు. సుధీర్ఘ కాలంగా గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్నందుకు రివార్డులను అందచేసినట్లు ఎఎస్పి తెలిపారు.

నగదును ఇస్తున్న ట్రస్ట్ ప్రతినిధి

పేద విద్యార్థినికి చేయూత

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక కారుణ్య హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కాకర్ల హిమబిందుకు అల్లాడ సురేష్ చారిటబుల్ ట్రస్ట్, హరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు విద్యాభ్యాసం నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. విద్యార్థిని కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నందున తన విద్యాభ్యాసానికి కొనసాగించేందుకు సాయమందించామని ట్రస్టుల ప్రతినిధులు తెలిపారు. ఇక నుండి హిమబిందు విద్యాభ్యాసానికి ఎటువంటి ఆటంకం లేకుండా ఆర్థికంగా తోడ్పడతామని చారిటబుల్ సంస్థల వ్యవస్థాపకులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్ హామీ ఇచ్చారని విద్యార్థిని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఘనంగా మరిణమ్మతల్లి పండగ

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని ఉపమాక గ్రామంలో ఆదివారం ఘనంగా మరిణమ్మతల్లి పండుగ నిర్వహించారు. గ్రామంలో శెట్టిబలిజ సంఘం పెద్దలు, యువకులు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఆషాడ మాసంలో ఈ పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. పూజారులను గ్రామంలో ఊరేగించగా భక్తులు పసుపు, కుంకుమ సమర్పించి ఆరాధించి మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమ ంలో శెట్టిబలిజ పెద్దలు, యువకులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

స్కూల్లో యోగా శిక్షణ

ప్రజాశక్తి-యస్.రాయవరం: మండల కేంద్రం లో వినయ్ స్కూల్లో ఉచిత యోగ శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమనికి బీహార్ స్కూల్ ఆఫ్ యోగా స్వామీజీ యోగా శిక్షణ ఇస్తున్నారు.ఆసక్తి వున్న వారు ఒక బెడ్ షీట్, వాటర్ బాటిల్ తీసుకొని రావాలని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు తెలిపారు. యోగా చేయడంతో మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు.

కళాశాలలో ప్రవేశానికి గడువు పొడిగింపు

ప్రజాశక్తి-మాడుగుల: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈ నెల 12 వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ శాస్త్రి తెలిపారు. ఈ నెల 12 నుండి మొదటి సంవత్సరం డిగ్రీ తరగతులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో రెండు పూటలా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రవేశానికి కళాశాలలో ఏర్పాటు చేసిన వెబ్ ఆప్షన్ల ద్వారా ఎటువంటి రుసుము చెల్లించకుండా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

రోడ్డు పనులకు నిధులు మంజూరు

-త్వరలో పనులు ప్రారంభిస్తాం

-పబ్లిక్ వింగ్ జిల్లా చైర్మన్ దగ్గుపల్లి సాయిబాబా

ప్రజాశక్తి-పాయకరావుపేట: పాయకరావుపేట పట్టణంలోని ప్రధాన మెయిన్ రోడ్డు పనులు కోటి 20 లక్షలతో ప్రారంభిస్తామని, త్వరలోనే ఎమ్మెల్యే గొల్ల బాబురావు శంకుస్థాపన చేస్తారని జిల్లా పబ్లిక్ వింగ్ దగ్గుపల్లి సాయిబాబా తెలిపారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ,ఈ మేరకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరైనప్పటికీ రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటికీ అప్పటి ఎమ్మెల్యే అనిత రోడ్డు వేయక పోవడంతో ఆ నిధులు వెనకి వెళ్లిపోయాయన్నారు. ఈ సంగతి ఎమ్మెల్యే అనితకి తెలిసినా.. చందాలు వేసుకుని రోడ్డు వేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి ప్రభుత్వంలో రోడ్డు వేయకుండా ఏమి చేశారని ప్రశ్నించారు. తాము రోడ్డు పనులు త్వరగా ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. టిడిపి పాలనలో పాయకరావుపేటలో ఏటువంటి అభివృద్ధి జరగలేదని విమరిశంచారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జగతా శ్రీను, వార్డ్ మెంబర్ తుమ్మలపల్లి సతీష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాయిబాబా

పూరి గుడిసెకు..

రూ.3.31 లక్షల విద్యుత్ బిల్లు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:రెక్కాడితేనే గాని డొక్కాడని కుటుంబం. వర్షం కురిస్తే కారి పోతుండడంతో మీదన టార్పాలిన్ కప్పిన గుడిసె. అటువంటి పూరిగుడిసెకు 3,31,951.17 అక్షరములా మూడు లక్షల ముప్పై ఒక్కవేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయి పదిహేడు పైసలు బిల్లు ఇవ్వడంతో ఇంటి యజమాని హతాశుడయ్యాడు. వివరాల్లోకి వెళ్తే తిమ్మాపురం శివారు గోకులపాడు గ్రామ నివాసి గుడాల రాజుబాబు ఆటో డ్రైవర్. ఉన్నది పూరిగుడిసె. దానిలో రెండు లైట్లు, ఫ్యాన్, టివి తప్ప ఇతర గృహోపకరణాలు ఉపయోగించే అవకాశం లేని నిరుపేద కుటుంబం. జూలై నెలలో రీడరు వచ్చి బిల్లు తీసి మూడు లక్షల సుమారు బిల్లు ఇవ్వడంతో లబోదిబో మంటున్నాడు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా సిబ్బందిని పంపి పొరపాటు జరిగితే సరిదిద్దుతామని తెలిపారు.

నకిలీ నోట్లు

నకిలీ నోట్ల కలకలం

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో దొంగ నోట్లు చలామణి అవ్వడంతో కలవరం రేపుతుంది. .పెట్రోల్ బంకుల కేంద్రంగా కొందరు వ్యక్తులు నకిలీ నోట్లను చలామణి చేస్తున్నారు. ఎవరికీ అనుమానం రాని విధంగా పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కోసం వచ్చి రూ.500 దొంగనోట్లు మార్చుతున్నారు. ఒరిజనల్ నోట్లు, దొంగనోట్లకు తేడాను బంకుల్లో పనిచేసే సిబ్బంది గుర్తించలేక పోతున్నారు. రెండు నోట్లు ఒకేలా వున్నాయని వారు చెబుతున్నారు. విధులు ముగించుకుని క్యాష్ కౌంటర్ వద్ద నగదు అప్పగించినప్పుడు దొంగనోట్లు బయట పడుతున్నాయి. దీంతో, తెలియక వాటిని పుచ్చుకున్న బంకు సిబ్బంది లబోదిబో మంటున్నారు. ఆదివారం నక్కపల్లి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులో పని చేస్తున్న సిబ్బందికి 500 రూపాయల నకిలీ నోట్లు 6 వచ్చాయి. దీంతో ఈ నష్టాన్ని తాము భరించాలని వారు ఆవేదన చెందుతున్నారు. ఇలా కొన్ని రోజుల నుంచి గుట్టు చప్పుడు గాకుండా నకిలీ కరెన్సీ నోట్లను కొందరు మార్చుతున్నారని తెలిసింది.

ప్రమాదకరంగా సుజల స్రవంతి భవనం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీ పరిధి లోని వెంకునాయుడు పేటలో ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న సుజల స్రవంతి భవనం శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉందని, అధికారులు మేల్కోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. జనసేన నాయకులు శిథిలావస్థలో ఉన్న సుజల స్రవంతి భవనాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలకు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు మధ్యలో ఈ సుజల స్రవంతి భవనం ఉందన్నారు. భవనం కూలిపోయేందుకు సిద్ధంగా ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన నాయకులు చిరంజీవి శ్రీను, లంక వీరపాత్రుడు, గొలుగొండ మండల నాయకులు కోన నారాయణరావు, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న నాయకులు

ఘాట్ రోడ్డు విస్తరణ జరిగేనా..

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో పందూరు ఇందేసమ్మ వాక సమీపంలో ఘాట్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. తరచూ ప్రభుత్వ కార్యక్రమాలకు మండలానికి వచ్చే స్థానిక ఎమ్మెల్యే బాబురావు కనీసం ఘాట్ రోడ్డు విస్తరణపై పట్టించుకోలేదని ప్రజలు, ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. బ్రిటీష్ కాలంలో నిర్మించిన ఈ ఘాట్ రోడ్డు నాటి నుంచి నేటి వరకు వన్ లైన్ రోడ్డుగానే మిగిలిపోయింది. దీంతో, డివిజన్ కేంద్రమైన నర్సీపట్నం వెళ్లేందుకు నిత్యం రద్దీగా ఉండే రోడ్డు కావడం, మలుపులు కారణంగా ఎదురెదురుగా వాహనాలు కనిపించక పోవడంతో పాటుగా అధిక లోడుతో వచ్చే భారీ వాహనాలతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరు కోవడం, కొన్ని ప్రదేశాలలో రోడ్డు నదిలోకి జారి పోయిన ప్రాంతాల్లో ఏ క్షణాన ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో వర్షాకాలం సమయంలో కొండ చరియలు విరిగి పడిన సందర్భాలు ఉన్నాయి. అధికారులు, నాయకులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని డివిజన్ వాసులు కోరుతున్నారు.

ఇరుకుగా ఉన్న ఘాట్ రోడ్డు

నేటి నుంచి కెజిహెచ్‌లో గుండె శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి - కలెక్టరేట్:కెజిహెచ్ లో మళ్లీ గుండె శస్త్ర చికిత్స (ఓపెన్ హార్ట్ సర్జరీ)లు చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కీలకమైన హార్ట్ లంగ్ యంత్రం, థర్మో కంట్రోల్ మిషన్ (టిసిఎం) మరమ్మతులకు గురి కావడంతో శస్త్ర చికిత్సలు నిలిపివేశారు. గత మూడు నెలలుగా ఇక్కడ ఆయా సేవలు అందలేదు. కేవలం ఊపిరితిత్తులకు సంబంధించిన చికిత్సలు మాత్రమే చేస్తున్నారు. దీంతో, పేద హృద్రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలియడంతో జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున స్పందించారు. హార్ట్ లంగ్, థర్మో కంట్రోలు పరికరాల కొనుగోలుకు అవసరమైన ప్రతిపాదన లను డిఎంఈ కార్యాలయానికి పంపారు. ఆయా పరికరాలు వచ్చే వరకూ, పాత హార్ట్ లంగ్ యంత్రం సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. ఇటీవల దీని మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తెచ్చారు. అద్దె ప్రాతిపదికపై థర్మో కంట్రోలు యంత్రమును హైదరాబాదు నుంచి రప్పించారు. ఈ పరికరానికి నెలకు రూ.40 వేలు చెల్లించాల్సి ఉంటుంది. గుండె శస్త్ర చికిత్సలు చేసే సమయంలో గుండె, ఊపిరితిత్తుల నిర్వహణను, హార్ట్ లంగ్ యంత్రం శరీర ఉష్ణోగ్రతను టిఎంసి యంత్రం పర్యవేక్షిస్తాయి. టిసిఎం పరికరం రప్పించేందుకు కలెక్టర్ చొరవ తీసుకున్నారు. ఈ రెండు పరికరాలు సమకూరడంతో గత కొద్ది రోజుల నుంచి ట్రయల్ రన్ నిర్వహించామని, అవి సక్రమంగా పని చేస్తున్నట్లు నిర్ధారణకు రావడం జరిగిందని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు. కేజీహెచ్‌లో ముగ్గురు కార్డియో థొరాసిక్ సర్జన్లు, ఎనస్థీషియా వైద్యులు అందుబాటులో ఉన్నారని, వీరి సహాయంతో ఈనెల 10 సోమవారం నుంచి గుండె శస్త్ర చికిత్సలు చేయాలని నిర్ణయించినట్లు మీడియాకు తెలిపారు.

కెజిహెచ్‌లో కార్డియాలజీ విభాగం రెండవ అంతస్తులో 2015లో కార్డియో థొరాసిక్ విభాగాన్ని ఏర్పాటు చేసి వైద్యులను నియమించారు. నాటి నుంచి ఈ ఏడాది మార్చి 23వ తేదీ వరకు సుమారు 1500 వరకు ఓపెన్ హార్ట్ సర్జరీలు చేశారు. ఈ ఏడాది మార్చి 24న మిషన్ మరమ్మత్తు కావడంతో శస్త్ర చికిత్సలు నిలిచి పోయాయి. అప్పట్నుంచి కార్డియోథొరాసిక్ వార్డులో ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించి శస్త్ర చికిత్సలు మాత్రమే చేస్తున్నారు. కార్డియాలజీ విభాగం మొదటి అంతస్తులో, గుండెకు సంబంధించిన స్టెంట్ లు వేస్తున్నారు.

దంత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-కలెక్టరేట్:అసోసియేషన్ ఆఫ్ అలయెన్స్ క్లబ్స్ (విశాఖపట్నం నార్త్), బాల వికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఫిషింగ్ హార్బర్ బీచ్ రోడ్, బుక్కావీధి బ్రిడ్జి స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి స్పందన లభించింది. వైద్యులు కె.శ్రీకాంత్ నేతృత్వంలో జరిగిన ఈ శిబిరం లో దంత సంరక్షణ, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు.దంత సమస్యలు ప్రాథమికంగా ఉన్నప్పుడే తగిన చికిత్స చేయించుకోవాలని శ్రీకాంత్ సూచించారు. ఈ శిబిరాన్ని అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఎ.విద్యా సాగర్ ప్రారంభించారు. క్లబ్ సభ్యులు కె.గాంధీ, డి.పోలారావు, ఎ.ఉషారాణి, క్లబ్ అధ్యక్షుడు ఎ. సత్యనారాయణ, బాల వికాస ఫౌండేషన్ సంస్థ కార్యదర్శి నరవ ప్రకాశ రావు, మహా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంచ్ ప్రభాకర్‌పై కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి -కొత్తకోట:విదేశాలలో ఉంటూ సోషల్ మీడియా వేదికగా దళితులను కించపరుస్తూ హీనంగా మాట్లాడిన పంచ్ ప్రభాకర్ రెడ్డిపై తక్షణమే సుమోటాగా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని రావికమతం మండలం కొత్తకోట అంబేద్కర్ సేవా సంఘం ప్రతి నిధులు బి.బుజ్జిబాబు, పూడి దేవ తదితరులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, విదేశాలలో ఉండి దళితులను కించ పరిచడం హేయమైన చర్య అన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాయిబ్ అంబేద్కర్ దళితులకే కాదు అందరి విద్యకు తన మేధాశక్తిని పంచారన్నారు. చదువుకున్న అజ్ఞానిలా మాట్లాడిన ప్రభాకర్ రెడ్డి వైసిపి పార్టీ సానుభూతి పరుడుగా చెప్పు కోవడం సిగ్గు చేటు అన్నారు. విదేశాలలో ఉండి కుల వివక్ష పై మాట్లాడటం ప్రభాకర్ రెడ్డి అవివేకం అన్నారు. మహాసేన రాజేష్‌పై ఉన్న రాజకీయ విభేదాలతో దళితులను నిందించడం తగదన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రభాకర్ రెడ్డి పై సుమోటా గా కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముందుగా కొత్తకోట ఎస్‌సి కాలనీ - 1 లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రయాణం..ప్రమాదకరం..

బిఎన్ రోడ్డులో అడుగడుగునా గుంతలు

ప్రజాశక్తి -కొత్తకోట:భీమునిపట్నం- నర్సీపట్నం రహదారిలో ప్రయాణించాలంటే నరకం చూడాల్సి వస్తుందని పలువురు వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం ఈ మూడు జిల్లాల ప్రజల రాకపోకలకు ఇదే ప్రధాన రహదారి. చోడవరం నుంచి నర్సీపట్నం వచ్చే రోడ్డు మార్గంలో మేడివాడ, పి.పొన్నవోలు, టి..అర్జాపురం, గర్జికం తదితర గ్రామాలలో రహదారిలో పెద్దపెద్ద గోతులు పడి చెరువుని తలపిస్తున్నాయి. ఈ గోతిల్లో పడి పలువురు వాహనచోదకులు గాయాల పాలయ్యారు. రోడ్డు వేస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు ఏళ్ల తరబడి చెబుతున్నా ఎక్కడా కార్యరూపం దాల్చలేదు. గత ప్రభుత్వ హయాంలో పాడైన రోడ్‌ను బాగు చేయక పోవడంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారాయి. ప్రజాప్రతినిధులు మాత్రం రోడ్డు విస్తరణ చేస్తామని హామీలు ఇవ్వడం తప్పా ఆ దిశగా కొన్ని గ్రామాలలో పనులు జరగక పోవడంతో వాహనచోదకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి కనీసం గోతులు అయినా పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు, గ్రామస్థులు కోరుతున్నారు.

గోతులుగా ఉన్న రోడ్డు

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ప్రకారం.. 17239 గుంటూరు - విశాఖపట్నం సింహాద్రి ఎక్స్‌ప్రెస్, 17267 కాకినాడ - విశాఖపట్నం ప్యాసింజర్ ప్రత్యేక రైలు, 17268 విశాఖపట్నం - కాకినాడ ప్యాసింజర్ ప్రత్యేక రైలు, 07466 రాజమండ్రి -విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్, 07467 విశాఖపట్నం - రాజమండ్రి ప్యాసింజర్ ప్రత్యేక రైళ్లను ఈ నెల 10 నుంచి 16 వరకు రద్దు చేశారు. అదేవిధంగా 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 11 నుంచి 17 వరకూ రద్దు చేశారు.

రైళ్ల దారి మళ్లింపు ఇలా..

13351 ధన్‌బాద్ - అలెప్పీ బొకారో ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11, 14 ,15 తేదీల్లోనూ, 12889 టాటానగర్ - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ 14వ తేదీన, 18637 హటియా - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ 15వ తేదీన, 12835 హటియా - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ రైలు 11వ తేదీన సాధారణ మార్గంలో కాకుండా నిడదవోలు - భీమవరం టౌన్ - గుడివాడ - విజయవాడ మీదుగా మళ్లించిన మార్గంలో నడుస్తాయి. ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని రైల్వే అధికారులు కోరారు.

దీక్ష చేపడుతున్న నేతలు, గిరిజనులు

కొనసాగిన రిలే దీక్షలు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో గొట్టువాడ శివారు అణుకు గ్రామానికి పాఠశాల, రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం మూడో రోజుకు చేరింది. సిపిఎం జిల్లా నాయకులు అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ పద్ధతిలో ఆకులతో టోపీ ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చి పాఠశాల, రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు దీక్షలు విరమించేది లేదని ఈ సందర్భంగా గిరిజనులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు డేవిడ్ రాజు, అణుకు గిరిజనులు పాల్గొన్నారు.

యుటిటి - 4 లీగ్ అంపైర్‌గా డాక్టర్ డివిఎస్‌వై.శర్మ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ ఆఫీసులో హెచ్‌జిఎగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ డివిఎస్‌వై.శర్మ ఈ నెల 13 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని పూణేలో జరగనున్న అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్ సీజన్ - 4కు అంపైర్‌గా ఎన్నికయ్యారు. యూటిటి - 4 లీగ్ పూణేలోని బలివాడి ఇండోర్ స్టేడియంలో జరగనుందని, ఆరు జట్లు పాల్గొంటాయని, ఈ పోటీలు 11 స్పోర్ట్స్ ఆధ్వర్యంలో టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకంలో జరగనున్నాయని 'ప్రజాశక్తి'కి శర్మ తెలిపారు. ఆరు జట్ల మధ్య మొత్తం 18 మ్యాచ్‌లు జరుగుతాయని, వీటిని ప్రతిరోజు రాత్రి 7:30 గంటల నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో లైవ్ ప్రసారం చేస్తారని వెల్లడించారు.